షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1St Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 253 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 16 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 253 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 16 August 2025 PAGES : 8 PRICE : 3/-

# మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం...



- మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన చంద్రబాబు, పవన్, లోకేశ్
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం
- 'స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం
- ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 15)

ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రభుత్వం -మిగతా 2లో

## సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో మహిళల్ని కించపరిచే డైలాగ్‌లు తొలగించాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 15)

ఆవకాయ పట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా .. ముందుండేది మహిళలేనని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. "మహిళలకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌ది. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత చంద్రబాబుది. సీఎం చంద్రబాబు అన్ని -మిగతా 2లో

## భారత్‌ను రక్షించేందుకు సుదర్శన్ చక్ర సిద్ధం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 15)

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం.

## కర్ణాటకపై కేంద్రం వివక్ష

### సీఎం సిద్ధరామయ్య

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 15)

కర్ణాటకపై కేంద్రం వివక్ష ప్రదర్శిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. 79వ



స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిధుల పంపిణీలో చిన్నచూపు చూస్తోందన్నారు. అందుకే తమ ప్రభుత్వం సొంతగా అభివృద్ధి మోడళ్లను అనుసరిస్తోందన్నారు. అంతే కాదు కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీ స్కీమ్‌లు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయన్నారు. ఐరాస జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు ఫిలేమన్ యాంగ్ స్వయంగా ఇక్కడకు వచ్చి పథకాలను పరిశీలించారని గుర్తు చేశారు. -మిగతా 2లో

## మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: పవన్ కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 15)

ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా విజయవాడలో



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 8,450 బస్సులు సిద్ధం చేసినట్టు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. అన్ని రకాల అవరోధాలను అధిగమించి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందన్నారు.

## భారత్-పాక్ అణుయుద్ధం వరకు వెళ్లాయి: ట్రంప్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 15)

రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి సిద్ధమైన డొనాల్డ్ ట్రంప్.. కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా పలు సంక్షోభాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించానని మరోసారి ప్రకటించుకున్నారు. భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణకు సంబంధించి మరోసారి అదే మాట మాట్లాడిన ఆయన.. ఆ రెండు దేశాలు



అణుయుద్ధంవరకు వెళ్లాయన్నారు. ఆ సమయంలో 6-7 విమానాలు నేల కూలాయన్న ట్రంప్.. రెండు దేశాల ఘర్షణను తామే పరిష్కరించినట్లు చెప్పారు. ఇలా గత ఆరు నెలల్లో ఆరు యుద్ధాలను ఆపానంటూ వైట్‌హౌస్‌లో వెల్లడించారు.

"గత ఆరు నెలల వ్యవధిలో ఆరు యుద్ధాలను ఆపాను. అందుకు నేను చాలా గర్వపడుతున్నా. భారత్-పాక్‌ల విమానాలు గగనతలంలోకి దూసుకెళ్లాయి. 6 నుంచి 7 విమానాలు నేలకూలాయి. అలా ఆ రెండు దేశాలు అణు యుద్ధానికి సిద్ధమవగా.. -మిగతా 2లో

## ప్రపంచ వేదికపై భారత్‌కు సముచిత గౌరవం లభిస్తోంది

పుతిన్ ప్రశంస
భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రపంచ నేతలు
భారత్ సాధించిన విజయాలు అందరికీ తెలిసినవే అన్న పుతిన్
శుభాకాంక్షలు తెలియజేసిన ఫ్రాన్స్

2



## పులివెందుల చరిత్రలో వైసీపీ ఎప్పుడూ ఓడిపోలేదు

జడ్పీటీసీ ఉప ఎన్నికపై న్యాయపోరాటం కొనసాగుతుందన్న సజ్జల
ఈసీ గుడ్డిగా వ్యవహరించిందని విమర్శ
పోలింగ్ బూత్ లలో వైసీపీ ఏజెంట్లు లేకుండానే పోలింగ్ నిర్వహించారని మండిపాటు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 15)

పులివెందుల చరిత్రలో వైసీపీ ఎన్నడూ ఓడిపోలేదని ఆ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికలపై న్యాయపోరాటం కొనసాగుతుందని చెప్పారు. జగన్ విలువలు కలిగిన వ్యక్తి అని అన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికలో అన్ని వ్యవస్థలను కూటమి నేతలు నిర్వీర్యం చేశారని... అయినా జగన్ సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. ఈసీ గుడ్డిగా వ్యవహరించిందని... -మిగతా 2లో



## భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు..



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 15)

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు.

"తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా -మిగతా 2లో

## గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసింది: షర్మిల



జగన్ కు, చంద్రబాబుకు మధ్య పెద్ద తేడా లేదని విమర్శలు
కుప్పంలో జగన్, పులివెందులలో బాబు.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
ప్రధాని మోదీ మెప్పు కోసమే ఇద్దరూ పనిచేస్తున్నారని ఆరోపణ
బీజేపీతో ఒకరిది బహిరంగ, మరొకరిది అక్రమ పొత్తు అని వ్యాఖ్యలు
ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ బలపడాలి అని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 15)

వైసీపీ అధినేత జగన్ కు, సీఎం చంద్రబాబుకు మధ్య పెద్ద తేడా ఏమీ లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. గతంలో కుప్పంలో జగన్ చేసిన దాన్నే, ఇప్పుడు పులివెందులలో చంద్రబాబు చేశారని ఆమె ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా షర్మిల -మిగతా 2లో

## మహనీయుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్య్రం

### మున్సిపల్ హైస్కూల్లో జెండా ఆవిష్కరించిన ఎంపీ మాగుంట





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**

79వ స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలులోని రామ్ నగర్ 2వ లైన్లో మున్సిపల్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకం ఆవిష్కరించారు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , మహనీయుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్య్రం వచ్చిందన్నారు. అనంతరం స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా స్కూల్లో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ లో గెలుపొందిన విజేతలకు డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతపల్లి గోపీనాథ్ , తాతా ప్రసాద్ , గణేష్, స్కూల్ సిబ్బంది పాల్గున్నారు.

## కిమ్స్ హాస్పిటల్‌లో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**



కిమ్స్ హాస్పిటల్, కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు కిమ్స్ హాస్పిటల్ లో ఉత్సాహంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన కిమ్స్ హాస్పిటల్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఓ హరీష్ జాతీయ పతాకాన్ని



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్వాతంత్య్రం అంటే కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, ప్రజలకు ఆరోగ్యసేవలు అందించే బాధ్యత కూడా ఉంది. కిమ్స్ హాస్పిటల్ ఈ ధ్యేయంతో ఎల్లప్పుడూ ముందుకు సాగుతూ, సమాజానికి నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి కట్టుబడి ఉందన్నారు. కార్డియాలజీ విభాగానికి చెందిన డాక్టర్ పి ఆనంద్ యాదవ్ (కార్డియాలజిస్ట్ , ఎలెక్ట్రో ఫిజియాలజిస్ట్), డాక్టర్ బి హైందవి (ఆప్తమాలజిస్ట్), డాక్టర్ ఏ రామకృష్ణ (అనస్థీషియాలజిస్ట్) హాజరయ్యారు. వేడుకలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి గిరి నాయుడు, సీఓఓ కె అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీహరిరెడ్డి స్వాతంత్య్రం యొక్క ప్రాముఖ్యతను, దేశ సేవలో వైద్యరంగం పాత్రను ప్రస్తావించారు. కిమ్స్ హాస్పిటల్ ఎల్లప్పుడూ ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలను అందిస్తూ, ఆరోగ్యరంగంలో ముందంజలో కొనసాగుతుందని హామీ ఇచ్చారు. కిమ్స్ హాస్పిటల్ మరియు కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. చివరగా దేశభక్తి గీతాలతో కార్యక్రమం ముగిసింది.

## స్వాతంత్య్ర దినోత్సవ ఫలాలు లబ్ధిదారులకు అందాలి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 15)**

79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ పి.లావణ్య జెండా ఆవిష్కరణ చేశారు. సిడిపిఓ మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా స్వాతంత్రం సాధించుకున్నామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని , అర్హులైన లబ్ధిదారులకు పౌష్టికాహార సేవలు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ జరీనా పార్వతి మల్లేశ్వరి ధనలక్ష్మి సుమతి, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం...

అధికారికంగా ప్రారంభించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళల కోసం ఈ కీలక పథకం నేటి నుంచి అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం ఉండవల్లి నుంచి తాడేపల్లి, కనకదుర్గ వారధి మీదుగా విజయవాడ బస్ టెర్మినల్ వరకు చంద్రబాబు, పవన్, లోకేశ్ బస్సులోనే వెళ్లారు. వీరితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు ఇతర కూటమి నేతలు కూడా ఈ ప్రయాణంలో పాల్గొన్నారు. మహిళా ప్రయాణికులతో కలిసి ప్రయాణిస్తూ వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. సీఎం, మంత్రులు ప్రయాణిస్తున్న బస్సు వెళ్లే మార్గంలో మహిళలు పెద్ద సంఖ్యలో గుమిగూడి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దారి పొడవునా మంగళహారతులతో నీరాజనాలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు. 'థాంక్యూ సీఎం సర్' అంటూ నినాదాలతో తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నేతలు పలుచోట్ల బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీలలో ఒకటైన ఈ పథకాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా మహిళల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

## సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో మహిళల్ని కించపరిచే డైలాగ్‌లు తొలగించాలి

రంగాల్లో మహిళలను ప్రోత్సహించారు. అనేక ప్రభుత్వ పథకాలు స్త్రీల పేరుతోనే అమలు చేస్తున్నాం. కొందరు మహిళల్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసే వారి తోలు తీస్తామని చెప్పండి. సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో మహిళల్ని కించపరిచే విధంగా ఉన్న డైలాగ్‌లు తొలగించేందుకు చట్టం తీసుకురావాలని సీఎం, డిప్యూటీ సీఎంను కోరుతున్నా. మహిళలను గౌరవించే సంప్రదాయం మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి" అని లోకేశ్ అన్నారు.

## కర్ణాటకపై కేంద్రం వివక్ష

కేంద్ర సంస్థలైన ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం, ఈడి, సీబీఐ ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా పనిచేయడంలేదని సిద్ధరామయ్య విమర్శించారు. ఈ విషయంపై బాధ్యతగల ప్రతి పౌరుడు తమ గొంతుక వినిపించాలన్నారు.

**మేఘ విస్ఫోటం.. శిథిలాల కింద 500 మందికి పైనే: ఫరూక్ అబ్దుల్లా**

దేశంలో 80 శాతం సంపద కేవలం 10 శాతం వ్యక్తుల గుప్పిటే ఉందని చాలా సంస్థల సర్వేలు వెల్లడిస్తున్నాయని సిద్ధరామయ్య గుర్తు చేశారు. వారు సమష్టిగా జీఎస్టీకి అందిస్తున్న మొత్తం 3 శాతం మాత్రమేనని విమర్శించారు. సాధారణ ప్రజలు 97 శాతం సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. తమ గ్యారంటీ పథకాలు రాష్ట్ర ప్రజల ఆర్థిక చిత్రపటాన్ని మార్చేశాయన్నారు. కర్ణాటక నక్సల్ రహిత రాష్ట్రమని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా చేసేందుకు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## భారత్-పాక్ అణుయుద్ధం వరకు వెళ్లాయి: ట్రంప్

వాటిని మేమే పరిష్కరించాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన భారత్.. తమ నిర్ణయంలో ఎటువంటి విదేశీ జోక్యం లేదని స్పష్టంచేసింది. ఈ అంశంపై లోక్‌సభలో ఇటీవల ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై దాడులను ఆపాలని తమకు ఏ దేశం చెప్పలేదని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసుకున్న తర్వాతే ఆపరేషన్‌కు విరామం ఇచ్చామన్నారు.

**పుతిన్‌తో భేటీపై ఉత్కంఠ..**

ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధానికి ముగింపు కోసం ప్రయత్నిస్తున్న ట్రంప్.. ఆగస్టు 15న పుతిన్‌తో భేటీకి సిద్ధమయ్యారు. అలాస్కాలో వీరిద్దరూ సమావేశం కానున్నారు. యాంకరేజ్‌లోని ఎల్మెండోర్ఫ్-రిచర్డ్‌సన్ బేస్‌లో ఈ సమావేశం జరగనున్నట్లు అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా పని చేసినప్పుడు పుతిన్‌తో ఆరుసార్లు భేటీ కాగా.. రెండోసారి పదవి చేపట్టిన తర్వాత రష్యా అధ్యక్షుడితో ఇదే తొలి సమావేశం.

## పులివెందుల చరిత్రలో వైసీపీ ఎప్పుడూ ఓడిపోలేదు

సీసీ ఫుటేజ్, వెబ్ కాస్టింగ్ ఇవ్వమంటే ఇవ్వడలేదని విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కార్యక్రమంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తాము కూడా ఢీ అంటే ఢీ అని తలపడి ఉంటే ఎన్నికల ఫలితం మరో విధంగా ఉండేదని... కానీ, ప్రజల ప్రాణాలకు ప్రమాదం రాకూడదని తాము భావించామని చెప్పారు. పోలింగ్ బూత్ లలో వైసీపీ ఏజెంట్లు లేకుండానే పోలింగ్ నిర్వహించారని మండిపడ్డారు. 15 పోలింగ్ బూత్ లకు 2 వేల మంది పోలీసులను పెట్టారని విమర్శించారు. ఇంటింటికీ వెళ్లి చూస్తే ఎంతమంది ఓటు వేశారో, ఎంత మంది వేలికి సిరా చుక్క ఉందో తెలుస్తుందని చెప్పారు. మన ప్రజాస్వామ్యాన్ని మనం రక్షించుకుందామని పిలుపునిచ్చారు.

## గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసింది: షర్మిల

మాట్లాడుతూ, "గతంలో కుప్పంలో ప్రజాస్వామ్యాన్ని జగన్ కాలరాస్తే, ఇప్పుడు పులివెందులలో చంద్రబాబు అదే పని చేస్తున్నారు. ఎన్నికల విషయంలో ఇద్దరూ తాలిబన్ల వలే వ్యవహరిస్తున్నారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇద్దరు నేతలు కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెప్పు పొందడం కోసమే పనిచేస్తున్నారని ఆమె విమర్శించారు.దేశంలో ఓట్ల చోరీతో మోదీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే, రాష్ట్రంలోని ఈ ఇద్దరు నేతలు కనీసం నోరు మెదపడం లేదని షర్మిల విమర్శించారు. "ఎందుకంటే బీజేపీతో ఒకరిది బహిరంగ పొత్తు అయితే, మరొకరిది అక్రమ పొత్తు. ఇందులో భాగంగానే రాష్ట్ర ఎంపీలు మొత్తం బీజేపీకి ఊడిగం చేస్తున్నారు" అని ఆమె ఆరోపించారు.

రాష్ట్రంలో, దేశంలో ప్రజాస్వామ్య విలువలు నిలబడాలంటే కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని షర్మిల స్పష్టం చేశారు.

## భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు..

ప్రజల తరఫున శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవి. ఇరుదేశాలు మరింత శక్తిమంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నాయి" – అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

"భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ సామాజిక–ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, ఇతర రంగాలలో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోంది. ప్రపంచ వేదికపై తగిన గౌరవాన్ని పొందుతోంది. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం" –రష్యా అధ్యక్షుడు పుతిన్

"భారత్‌కు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్‌ల మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాం" – ఇజ్రాయెల్ ఎంబసీ

"భారత ప్రజలందరికీ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ మాల్దీవులకు ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుంది. ఇరుదేశాల మధ్య ఉన్నత స్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాం" – మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

"భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ వారం ప్రారంభంలో న్యూదిల్లీతో జరిపిన చర్చలు ఇరుదేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయి. మరిన్ని దౌత్య సంబంధాల కోసం ఎదురు చూస్తున్నాం" – సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్

దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్' ఇతివృత్తంతో ఈ స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు.

## ప్రపంచ వేదికపై భారత్‌కు సముచిత గౌరవం లభిస్తోంది

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 15)**

భారత స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ సాధించిన విజయాలను కొనియాడుతూ, ప్రపంచ వేదికపై దేశానికి 'సముచిత గౌరవం' లభిస్తోందని ప్రశంసించారు. ఫ్రాన్స్, అమెరికాతో దేశాల అధినేతలు కూడా భారత్‌కు అభినందనలు తెలియజేశారు."ఆర్థిక, సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలతో పాటు ఇతర అనేక రంగాల్లో భారతదేశం సాధించిన విజయాలు అందరికీ తెలిసినవే. అంతర్జాతీయ వేదికపై మీ దేశానికి గొప్ప గౌరవం లభిస్తోంది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకుంటూ, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తామని పుతిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌తో తమ దేశానికి ఉన్న బలమైన బంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**

బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవం వేడుకలను బిజెపి కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జి వైసీ యోగయ్య యాదవ్ ముందుగా మాట్లాడుతూ దేశములోని ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే ఈ రోజు దేశ వ్యాప్తంగా స్వతంత్య్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. దేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 79 వసంతాలైనప్పటికీ ఎక్కువ కాలము దాదాపు 60 సంవత్సరాల పాటు దేశాన్ని కాంగ్రెసు పార్టీ పాలించటము కారణంగా నెహ్రూ విధానాల వలన దేశ ప్రజలను కులాలు, ప్రాంతాలు, మతాల వారీగా విభజించి ఓటు బ్యాంకు రాజకీయాల వలన దేశము అభివృద్ధి చెందలేదన్నారు. ఈ 11 సంవత్సరాల మోడీ పరిపాలనలోనే దేశం అభివృద్ధి చెంది ప్రపంచ దేశాలకు భారత్ విశ్వ గురువుగా రూపు దిద్దుకొనే సమయం ఆసన్నమైందన్నారు. మోడీ నాయకత్వంలోనే రక్షణ పరంగా పటిష్టంగా ఉన్నదని, దానికి ఉదాహరణే ఇటీవల కాశ్మీర్‌లోని పెహల్గాంలో జరిగిన సంఘటనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌ను కోలుకోలేని విధంగా దెబ్బతీసిన తరువాతనే ప్రపంచ దేశాలకు భారత్ శక్తి సామర్థ్యాలు ఏంటో తెలిశాయన్నారు. ఇప్పుడు భారత దేశం ప్రపంచంలోనే 3వ ఆర్థిక వ్యవస్థగా ఎదగటానికి మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమే కారణమన్నారు. గత ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందంటే మోడీ చరిష్మానే కారణమన్నారు. కూటమి పార్టీలు కలసి కట్టుగా వ్యవహరించి ఒకరికొకరు గౌరవించుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు సేగ్గెం శ్రీనివాసరావు మాట్లాడుతూ 1857లో సిపాయిల తిరుగుపాటుతో స్వాతంత్య్ర సంగ్రామానికి పునాదులు ఏర్పడ్డాయన్నారు. అప్పటి నుంచి ఎంతో మంది త్యాగ ఫలితమే మనకు స్వాతంత్య్రం సిద్ధించి దేశ ప్రజలు మోడీ పరిపాలనలో సుఖంగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహ, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరు ఆంజనేయులు, తీగల సత్యవతి, సీతారామయ్య, కాటా రాధాకృష్ణ మూర్తి, భగత్ వినోద్, కటారి సుధాకర్ యాదవ్, సంజీవ్ కుమార్, మధు యాదవ్, రమాదేవి, అపర్ణ, తిరుమల, గుర్రం సత్యనారాయణ, గుర్రం రంగనాథ్, అల్లరి రామయ్య, సిరీస్, మోజే, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ విఆర్‌ఓగా కిలారి సుబ్బారావు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)**

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి డోలా వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ విఆర్ఓగా ఏలూరు విఆర్ఓ కీలారి సుబ్బారావు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఏలూరు విఆర్ఓ కిలారి సుబ్బారావు మంత్రి డోలా వీరాంజనేయ స్వామికి వీఆర్వో కిలారి సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

జండా ఊపి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

గుర్తింపు కార్డుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు

ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలకు ఉచితంగా ప్రయాణం

4



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 15)**

స్వాతంత్ర్య ఫలాలను అట్టడుగు నిరుపేదలకు అందించడం, తద్వారా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం స్థానిక బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగింది. బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన వేడుకలు అంబరాన్ని అంటాయి. వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. పోలీసుల కవాతు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రాంగణంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో ఆ ప్రాంతం మారుమోగింది. దేశభక్తి గీతాలతో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు (తరువాయి 4లో...)

# మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం

### రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)**

మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగానే వారికి ఉచిత ప్రభుత్వ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ " స్త్రీ శక్తి " పథకాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఒంగోలు బస్టాండ్ లో ఈ పథకాన్ని ఆయన ప్రారంభించారు. విజయవాడ బస్టాండులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించగా దానికి అనుబంధంగా ఒంగోలులోని బస్టాండులో ఏర్పాటు చేసిన పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీరు వీక్షించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి స్వామితో పాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ప్రముఖ వైద్యురాలు, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ (తరువాయి 4లో...)



# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 15)**

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమం, గ్రామ వాలంటీరు శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌లతో



కలసి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి స్వామి 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయాధీశులకు, అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, మీడియా ప్రతినిధులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులకు నా నమస్సుమాంజలి, అమరవీరులకు నా నివాళులు అర్పిస్తున్నానని తెలియచేస్తూ, ఎందరో మహానుభావుల పోరాటం, త్యాగం, కృషి ఫలితంగా 1947 ఆగష్టు15వ తేదీన మనకు స్వాతంత్ర్యం సిద్దించిందన్నారు. అలాగే మనదేశ సరిహద్దులలో వారి జీవితాల్ని పణంగా పెట్టి మనల్ని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికులకు, మాజీ సైనికులకు అందరికీ నమస్సుమాంజలులు తెలియజేస్తూ, అమరులైన సైనికులకు నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల పహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అంజలిఘటిస్తూ, ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన మన సైనికులకు అభినందనలు (తరువాయి 4లో...)



# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం









తెలియజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి, హంగు, ఆర్భాటా ల్లేకుండా సమర్ధవంతమైన పారదర్శకమైన పాలన సాగించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చేపట్టుచూ, పేదరిక నిర్మూలన, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, వరరుల సమర్ధ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగు అంశాలను ప్రధానంగా తీసుకుని ప్రతి జిల్లాలో 15 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రణాలికలు రూపొందిస్తున్నట్లు మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి తెలుపుతూ, జిల్లా ప్రగతి పై సమగ్రంగా తన సందేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు ప్రకాశం పంతులు మునిమనవడు సంతోష్ కుమార్, గన్నవరపు వందనం కుమారుడు భాస్కర్‌రావు, స్వర్గీయ కరవాది వెంకటేశ్వర్లు కుమార్తె సుబ్బలక్ష్మి, అల్లుడు శేషగిరిరావు, స్వర్గీయ మాటుమదుగు సుబ్రహ్మణ్యం కుమార్తె దాసరి నాగ సులోచనలను మంత్రి స్వామి సన్మానించడం జరిగింది. అలాగే మాజీ సైనికులను మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి సన్మానించడం జరిగింది.

**ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు :**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీ రాజ్, సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ మరియు దాని అనుబంధ శాఖలు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీ ఎస్ ఆర్ టి సి), ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ శకటాల ప్రదర్శనకు గాను వ్యవసాయ దాని అనుబంధ శాఖల శకటానికి మొదటి బహుమతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు సంక్షేమ శాఖల శకటాలకు సంయుక్తంగా రెండో బహుమతి, విద్యా శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించగా, సంబందిత శాఖల అధికారులకు, మంత్రి మెమోంటోలను అందచేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఒంగోలులోని డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, గుంటూరు ఆక్స్ ఫోర్డ్ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ ఆలకూరపాడు, కెజిబివి బిట్రగుంట, సూర్య ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతి కాలేజీ, పేస్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, కెజిబివి బిట్రగుంట విద్యార్థుల ప్రదర్శనకు సంయుక్తంగా మొదటి బహుమతి, జడ్పీహెచ్ఎస్ ఆలకూరపాడు, గుంటూరు ఆక్స్ ఫోర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు సంయుక్తంగా ద్వితీయ బహుమతి, సూర్య ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతి కాలేజీ విద్యార్థుల ప్రదర్శనకు సంయుక్తంగా తృతీయ బహుమతి లభించగా, పేస్ కాలేజీ విద్యార్థుల ప్రదర్శనకు ప్రోత్సాహక బహుమతి లభించగా, సంబందిత పాఠశాలల ఉపాధ్యాయులకు, విద్యార్డులకు మంత్రి మెమోంటోలను అందచేశారు.

**ఆకట్టుకున్న ప్రభుత్వ స్టాల్స్**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మెప్మా, ఆర్ డబ్ల్యూ ఎస్., మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, ఉద్యాన శాఖ, జల వనరుల శాఖ, మత్స్య శాఖ, అటవీ శాఖ, పరిశ్రమల శాఖ, మైన్స్, పశు సంవర్ధక శాఖలు, ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు పై ప్రత్యేకంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయడమైనది. ఈ స్టాల్స్ ఏర్పాటుకు గాను మైన్స్ శాఖ స్టాల్ కు మొదటి బహుమతి, పశు సంవర్ధక శాఖ స్టాల్ కు ద్వితీయ బహుమతి, మెప్మా శాఖకు తృతీయ బహుమతి లభించగా, సంబందిత శాఖల అధికారులకు, మంత్రి మెమోంటోలను అందచేశారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు :**

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగస్తులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మొత్తం 465 మందికి ప్రశంసా పత్రాలను మంత్రి అందచేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఏపి మాల వెల్ఫేర్ కార్పోరేషన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ కుమార్, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం





ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తున్నట్లు చెప్పారు. అధిక మొత్తంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు, దీపం-2, డిఎస్సీ పరీక్షల నిర్వహణ, ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు, ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకాలను ఇప్పటికే అమలు చేశామన్నారు. తాజాగా ప్రభుత్వ బస్సులలోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి చేస్తున్నామన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. మన జిల్లా మహిళలు కేవలం మన జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాల్లోనూ ఈ వెసులు బాటు ఉపయోగించుకోవచ్చన్నారు. ప్రకాశం జిల్లాలో ఐదు ప్రజా రవాణా డిపోలు ఉండగా మొత్తం 485 బస్సులు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ప్రతి రోజూ 1.50 లక్షల మంది ప్రజలు ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద వీటిలో 326 బస్సులను (పల్లె వెలుగు 248, అల్ట్రా పల్లె వెలుగు 4, ఎక్స్‌ప్రెస్ 74) కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ బస్సుల ద్వారా 1.20 లక్షల మంది మహిళలకు లబ్ది కలుగుతుందని వివరించారు. జిల్లాలోని 13 లక్షల మంది మహిళలూ ఈ పథకం కింద ప్రయోజనం పొందుతారని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేసే ఇళ్ల స్థలాలను కూడా మహిళల పేరుతోనే పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. రైతులకు కూడా త్వరలోనే పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మహిళా సాధికారతకు, ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు. స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం వలన ప్రతి మహిళకు నెలకు రూ.1500 నుంచి 2000 రూపాయల వరకూ ఆదా అవుతుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన ఈ 14 నెలల్లోనే ఒక్కొక్క హామీని అమలు చేస్తున్నామన్నారు.

**డ్రైవర్ దామచర్ల...!!**

మహిళల కోసం ప్రత్యేకంగా సిద్ధంగా ఉంచిన బస్సులకు వేద మంత్రోచ్చారణల మధ్య మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు డ్రైవర్ పాత్ర పోషించారు. మహిళలతో పాటు ప్రజా ప్రతినిధులను ఎక్స్‌ప్రెస్ బస్సులో ఎక్కించుకొని నడిపి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ జి సత్యనారాయణ, డిపో మేనేజర్ జి శ్రీనివాస్, సూపరింటెండెంట్ బి ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం







ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. జాతీయత, సంస్కృతులను చాటుతూ తొమ్మిది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆలోచింప చేశాయి. జిల్లా అభివృద్ధిని చాటుతూ ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి. తదుపరి స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులైన మరుప్రోలు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరమ్మ, యర్రం అన్నమ్మ, జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య కుటుంబ సభ్యురాలైన పింగళి రమాదేవి లను శాలు వలు, పుష్పమాలలతో మంత్రి సత్కరించారు. వారికి అభివాదం చేసి బహుమతులు అందించారు. భారత సైన్యంలో అసువులు బాసిన అమర జవాన్ ల కుటుంబ సభ్యులైన షర్మిల బేగం, షేక్ అత్తరున్నీసా, సింగంశెట్టి నాగ సుజాత, రబియా బీబి లకు ఇంటి నివేశన స్థలాలు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఒక్కరికి మూడు గజాల చొప్పున స్థలాన్ని ఇస్తూ పత్రాలను అందించారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో పయనించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. అన్ని రంగాలలో బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేదలను దారిద్రరేఖ దిగువ నుంచి పైకి తెచ్చేందుకు పి4 విధానాన్ని సమర్ధంగా అమలు చేస్తుందన్నారు. పి4 అమలులో రాష్ట్రంలోని బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించడంతో చేనేతల కష్టాలు తీరుతాయన్నారు. సూర్యలంక బీచ్‌ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల ప్రణాళికలతో ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ, ఎం ఎం కొండయ్య, ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జల హేమలత, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రముఖులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 1)**

సూపర్ సిక్స్ హామీలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన హామీల్లో భాగంగానే నేడు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని ఈ మేరకు చీరాల నియోజకవర్గం మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, ఉచిత ప్రయాణానికిగా జీరో ఫేర్ టికెట్ ను జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆ హామీల్లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించామని, గుర్తింపు కార్డు కలిగిన మహిళలు ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రం అంతటా ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు.



ప్రస్తుతం ఆర్టీసీలో ఉన్న 74% బస్సులను ప్రత్యేకంగా స్త్రీ శక్తి పథకానికి కేటాయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1,000 కొత్త బస్సులను కొనుగోలు చేశామన్నారు. 13 లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించిన పాత బస్సులను మార్చామని మంత్రి వెల్లడించారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి, ఐదేళ్లలో ఆర్టీసీని సర్వనాశనం చేశారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బస్సులకు సరైన మెయింటెనెన్స్ లేక ప్రయాణం మధ్యలో ఆగిపోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రయాణికులు ఇబ్బందులు పడిన ఏకైక ప్రభుత్వం జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వమే అని మంత్రి విమర్శించారు.

# శ్రీ సాయి పాఠశాల నందు ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)**

మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి పాఠశాల నందు శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సాయి పాఠశాల కరస్పాండెంట్ కె.వి శేషమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. తన ప్రసంగంలో ఆమె స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తుచేసి, దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్ మౌనిక, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఎస్పీ ఏ ఆర్ దామోదర్

మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పణ చేసిన జిల్లా ఎస్పీ

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్‌శాఖ









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణం దేశభక్తి ఉప్పొంగే వాతావరణంతో నిండిపోయింది. జిల్లా ఎస్పీ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన ప్రజలకు, పోలీస్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలైన ఎస్‌బీ, డీసీఆర్‌బీ, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డీపీఓ, ఇతర విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య దినోత్సవం అనగా ఎందరో గొప్ప త్యాగమూర్తుల త్యాగఫలితం. వారి త్యాగఫలాన్ని మన భారతీయులమంతా ఆనందంగా అనుభవిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులను గుర్తుచేసుకుంటూ, వారిని ప్రేరణగా తీసుకొని ప్రతి పోలీస్ సిబ్బంది దేశ సేవకు, ప్రజా సేవకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే పోలీస్ వ్యవస్థ ముఖ్య లక్ష్యమని, ప్రతి పోలీస్ ఉద్యోగి ఈ బాధ్యతను గౌరవంగా మోసుకుంటూ నిత్యం న్యాయ సాధన కోసం కృషి చేయాలన్నారు. తన విధుల్లో ప్రజల పట్ల మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని, విధుల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని సిబ్బందిని ఉద్దేశించి సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ అందరికి మిఠాయిలను పంచి పెట్టారు. అనంతరం శాంతి భద్రతలు, నేర నియంత్రణ, నిందితులకు శిక్షలు పడేటట్లు చేయడం, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధం మరియు ఇతర విధుల్లో అత్యుత్తమ సేవలు అందించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, డిపిఓ రామ్మోహన్‌రావు, జిల్లాలోని సిఐలు, ఎస్‌ఐలు, డీపీఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం మన స్వాతంత్ర్యం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 15)

ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం మన స్వాతంత్ర్యం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కార్యాలయం, మండలంలోని రాయవరం గురుకుల పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొనీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. దేశం కోసం ఎందరో స్వాతంత్ర సమరయోధులు ఎన్నో త్యాగాలు చేశారని దాని ఫలితమే ఇప్పటి మన స్వాతంత్రం అని అన్నారు. రాయవరం గురుకుల పాఠశాలలో మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మునుపెన్నడు లేని విధంగా తల్లికి వందనం పేరుతో ఎంతమంది విద్యార్థులున్నా అందరికీ సంవత్సరానికి 13000 చొప్పున ఇస్తున్నారన్నారు. నాణ్యమైన బియ్యంతో విద్యార్థులకు హాస్టల్లో భోజనం అందిస్తున్నారని, ప్రతి విద్యార్థికి యూనిఫామ్, పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. బాగా చదువుకున్న విద్యార్థులకు స్టైఫండ్ అందిస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో నీటి సమస్య ఉందని శాసనసభ్యులు వారి దృష్టికి తేగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని మాట ఇచ్చారు.

## ఎంతోమంది ప్రాణత్యాగాలు, పోరాట వీరుల బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 15)

ఎంతోమంది ప్రాణత్యాగాలు, పోరాట వీరుల బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ పై జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగురవేశారు. త్రివర్ణ పతాకానికి ఆయన సెల్యూట్ చేసిన తదుపరి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని



జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. ఎంతోమంది త్యాగాల చేత, ప్రాణాలు అర్పించడం చేత, వారు సర్వాన్ని కోల్పోవడం ద్వారా ఒక వలస సామ్రాజ్యవాద ప్రభుత్వం చేతి నుండి మనం స్వాతంత్ర్యాన్ని పొందామని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన తర్వాత స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. మనం మన స్వదేశీ ప్రభుత్వంలో ఎవరిమీద ఆధారపడకుండా, స్వతంత్రంగా,ఆర్థికంగా ఎంతో బ్రహ్మాండమైన పురోగతిని సాధిస్తున్నామని ఆయన తెలిపారు. సైనికపరంగా, విదేశీ విధానాల పరంగా మనం ప్రపంచ దేశాలతో ఎంతో బ్రహ్మాండంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. మనకు స్వాతంత్ర్యం రావడానికి ఎంతో మంది మహనీయుల ప్రాణ త్యాగాల గాధలను పెద్దవాళ్లు,చిన్న పిల్లలు కు తెలియజేయాలన్నారు. మన స్వాతంత్ర్య సమరయోధులు ఎంతో త్యాగధనులు అని ఆయన అన్నారు. అభివృద్ధి సంక్షేమాలకు అందరం పునరంకితులమవుదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మల్లికార్జునరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్యదర్శి అన్నా కృష్ణ చైతన్య

విద్యార్థుల దేశభక్తి గీతాలతో కళకళలాడిన ప్రాంగణం





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 15)

కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో జరిగాయి. ఉదయం నుంచే కళాశాల ప్రాంగణం జాతీయ పతాకం రంగులతో అలరారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో కార్యదర్శి అన్నా కృష్ణ చైతన్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “స్వాతంత్ర్యం మనకు లభించిన వరం, దానిని కాపాడటం మన బాధ్యత. కృషి, క్రమశిక్షణ, నిజాయితీతో ముందుకు సాగి దేశాభివృద్ధికి తోడ్పడాలి” అని విద్యార్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. “మన స్వాతంత్ర్యం సాధించడానికి చేసిన త్యాగాలు మరిచిపోరాదు. చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించాలి” అని ప్రిన్సిపాల్ చెప్పారు. విద్యార్థులు ఉత్సాహంగా దేశభక్తి గీతాలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు. “సారే జహాం సే అచ్చా,” “జై జవాన్ జై కిసాన్,” వంటి గీతాలు ప్రాంగణాన్ని దేశభక్తి సవ్వడులతో నింపాయి. కొందరు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులపై ప్రసంగాలు చేసి చప్పట్లు అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు కార్యదర్శి అన్నా కృష్ణ చైతన్య స్వయంగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావన పెంపొందిందని నిర్వాహకులు అభినందించారు.

## కార్పొరేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాల్గొన్న ఎంపీ మాగుంట








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ముందుగా మహనీయులు చిత్రపటాలు పూలమాల నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు , మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ఉత్తమ సేవా పత్రాలు మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె. వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించారు.

## జండా వందనం చేసిన ఎఎంసి ఛైర్మన్ ఇమాంసా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం పట్టణం, ఆగస్టు 15)

భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం దగ్గర శనివారం జరిగిన జెండా వందన కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు, పొదిలి ఎఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ముఖ్య



అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, ఏఎంసి డైరక్టర్‌లు సోమిశెట్టి శ్రీదేవి, శైలజ, ఇతర నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఇమాంసా మాట్లాడుతూ దేశభక్తి ఒక్కరోజే కాదని ప్రతిరోజు దేశభక్తి కలిగి ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవాలని స్వాతంత్రం కోసం కష్టపడిన స్వాతంత్ర సమరయోధులను గుర్తు తెచ్చుకొంటూ ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవం ఇంకా ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలియజేశారు

## మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది పోరాట వీరుల ప్రాణ త్యాగాలు. బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. మనం మన స్వదేశీ ప్రభుత్వంలో ఎవరి మీద ఆధారపడకుండా స్వాతంత్ర్యంగా ఆర్థికంగా ఎంతో పురోగతి సాధిస్తున్నామని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## పరేడ్, పతాకావిష్కరణతో దేశ భక్తిని చాటిన ప్రకాశం జిల్లా











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు గౌరవ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు ,వయోవృద్ధులు సంక్షేమం, సచివాలయం , గ్రామ వాలంటీర్ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకులకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ,ప్రకాశం జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు ,రాజకీయ ప్రముఖులు హాజరై జిల్లా పోలీస్ సిబ్బందికి, వేడుకలకు విచ్చేసిన ప్రజలకు, మీడియా మిత్రులకు, యావన్మందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పెరేడ్ కమాండర్ ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, పరేడ్ పరిశీలన వాహనం ఎక్కి పరేడ్ ప్లటూన్లను పరిశీలించి తిరిగి సభా వేదిక చేరుకొన్నారు. అనంతరం తన ప్రసంగంలో స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాల గురించి గుర్తు చేసుకున్నారు. జిల్లా ప్రగతిని, అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను మంత్రి గారు వివరించారు. ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నియంత్రణ కోసం జిల్లాలో 858 ఈగల క్లబ్ లను ఏర్పాటు చేయడమైనది. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి ఉంచి జిల్లాలో మహిళలు ఎక్కువగా ఉండే 111 హాట్ స్పాట్ లను గుర్తించి 6 శక్తి బృందాలను ఏర్పాటు చేసి డ్రోన్స్, సి.సి. కెమెరాలు, పెట్రోలింగ్ ద్వారా పర్యవేక్షణ చేయుచున్నారు. విద్యాసంస్థల పరిధిలో పొగాకు ఉత్పత్తి విక్రయాన్ని నిరోధించేందుకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం ద్వారా జిల్లాలో 4346 కేసులు నమోదుచేసి 3 లక్షల 95 వేల 480 రూపాయలు జరిమానాలు విధించడమైనది. సైబర్ నేరాలపై జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కల్పించినందున గత 4 నెలల కాలములో ఒక్క సైబర్ కేసు కూడా నమోదు కాలేదు. పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీన పరచుకోవటమైనది. స్వాతంత్ర్య సమరయోధుల వారి కుటుంబ సభ్యులను మంత్రి , జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధిని తెలుపుతూ ప్రత్యేకంగా తయారు చేసిన శకటాల ప్రదర్శనను తిలకించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ విద్యార్థులు, కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రౌండ్‌లో వినూత్నంగా రూపంలో డ్రోన్‌లతో భారత జాతీయ జెండాను ఆకాశంలో పోలీసులు ప్రదర్శించారు. అత్యాధునిక సాంకేతికతతో నిర్వహించిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఎంతోగానో ఆకట్టుకుంది. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను గౌరవ మంత్రి గారు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. విధినిర్వహణలో పోలీసు అధికారులకు, సిబ్బందికి పోలీసు ఉత్తమ సేవా పతకం,సేవా పతకాలు మరియు ప్రశంసా పత్రాలను మంత్రి వర్యులు ప్రదానం చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, డిపిఓ రామ్మోహన్‌రావు, పోలీస్ అధికారులు, ప్రముఖులు, జిల్లా అధికారులు, జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన పొదిలి ఆల్ఫా స్కూల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వేల్పుల వెంకట్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు దేశ ప్రగతిలో భాగస్తులు కావాలని , ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకుని దేశం పేరుని ఉన్నత శిఖరాలకు చేర్చాలని సందేశం అందించారు. చక్కని సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు , ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ , సీనియర్ ఉపాధ్యాయులు శశికళ మేడమ్, కోటా రెడ్డి , తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ ప్రతిభ పరీక్షలలో రాణించిన వారికి బహుమతులు ప్రదానం చేసారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 15)

యర్రగొండపాలెంలోని గాయత్రి పబ్లిక్ స్కూల్ నందు చైర్మన్ పి. నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న శుభవేళ. ఈ శుభవేళ పెరేడ్ నిర్వహిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి మాట్లాడుతూ దాదాపు రెండు వందల ఏళ్ల పాటు సాగిన బ్రిటిష్ పాలనలో భారత దేశం బానిసత్వాన్ని అనుభవించిందని, ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి మనకు స్వేచ్ఛను అందించారని గుర్తుచేశారు. 1947 ఆగస్టు 15 న వచ్చిన స్వాతంత్ర్యం వారి త్యాగఫలితమన్నారు. ప్రతి పౌరుడు వారి త్యాగాలను స్మరించుకోవడం మన కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జి పున్నారావు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఏఓ రామకృష్ణరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 15)

మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు వాటర్ బాటిల్ పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, స్కూలుకు కుర్చీలు పంపిణీ చేసిన దాత మూలే. శ్రీనివాసరెడ్డి, కుర్చీలు పంపిణీ చేసిన దాత శ్రీనివాసరెడ్డిని ప్రధానోపాధ్యాయులు అభినందించారు.మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఎస్ఎంసి చైర్మన్ ముద్దా యాకోబు, కత్తి అజయ్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఎంతోమంది త్యాగధనులు ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పోరాటం కొనసాగించారాని ,తమ ఆస్తులు తృణప్రాయంగా భావించి దేశ స్వతంత్ర ఉద్యమం కోసం ఖర్చు చేశారని, వారందరినీ మనం స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అలాగే మహాత్ముని ఆశయాల సాధన కోసం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతిన బూనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి, కేకేసీ చైర్మన్ దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణ రెడ్డి, యెర్రగొండపాలెం నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, రాష్ట్ర మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ రఫీ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, జిల్లా కేకేసీ చైర్మన్ ఉంగరాల శ్రీను, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి రవి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, తాత శ్రీనివాస్ రావు, కాకర్లపూడి వేణు, గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇరిగినేని నరసయ్య , షేక్ రవూఫ్ ,పైనం మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల కంట్రోల్ రూమ్ చైర్మన్ బొడ్డు సతీష్, ఈమని కోటేశ్వరరావు, కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఏ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం

### జాతీయ పథకాన్ని వేగుర వేసిన హెచ్ఎం విజయ దుర్గ



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపూడి ఏ ఏ పాఠశాల ప్రధాన నోపాధ్యాయురాలు విజయదుర్గ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అంజేశారు,అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి అట్లాడుతూ ఎంతోమంది వీరులు పోరాటలు చేసి ప్రాణ త్యాగాలు. బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు లీలావతి,అనూష, మండల టిడిపి ఏసీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, గ్రామ పెద్దలు గురిజాల రాజు, గురిజాల జర్జీ, గురిజాల ప్రసాద్, గురిజాల పెద్దయ్య, అంగన్వాడీ కార్యకర్త కేజియమ్మ, విద్యార్థుని, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద పట్టపుపాలెం జెడ్పీ హై స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

ఉలవపాడు మండల పరిధిలోని పెద పట్టపు పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెదపట్టపాలెం గ్రామ ఎస్ఎంసి చైర్మన్ వాయల తిరుపతిరావు సర్పంచి ఆవల జయరాం, గ్రామ కాపులు గ్రామ పెద్దలు హాజరైనారు. ఆ టల పోటీల్లో గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు. కార్యక్రమానికి ముందు లాంగ్ మార్చ్ పీడీ దాసరి బాలయ్య ఆధ్వర్యంలో జరపడం జరిగినది నృత్య ప్రదర్శన జరిగినది. ఈ కార్యక్రమం మొత్తానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే సలీం భాష అధ్యక్షత వహించినారు త్రిబుల్ ఐటీ సీటు సంపాదించినటువంటి వాయుల శశిధరకి గ్రామం తరపున 2000 రూపాయలు నగదు బహుమతి అందించడం జరిగినది. గత విద్యా సంవత్సరంలో మొదటి రెండో మూడో బహుమతులు సాధించినటువంటి విద్యార్థులకు కూడా గ్రామస్తులు నగదు బహుమతి ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సుదర్శభాస్కరరావు గ్రామ యువ నాయకులు. ఆ వల వాసు పాల్గొనడం జరిగినది కొత్తగా ఉద్యోగము సంపాదించినటువంటి ఇరువురికి గ్రామ పెద్దల సన్మానం చేయడం జరిగినది.



## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 15)

క 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మర్రిపూడి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆవరణలో జాతీయ జెండాను డాక్టర్ వీరబాబు ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పోరాట వీరుల ప్రాణ త్యాగాలు. బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. మనం మన స్వదేశీ ప్రభుత్వంలో ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్ర్యంగా, ఆర్థికంగా ఎంతో పురోగతి సాధిస్తున్నామని డాక్టర్ తెలిపారు.

# దళిత స్వాతంత్ర్యాన్ని ఎండమావిగా మార్చిన మనువాద ప్రభుత్వాలు

**78 ఏళ్ళయినా దళితులకు శ్మశాన భూములు కూడా ఇవ్వని అగ్రకుల "స్వాతంత్ర్యం" దళిత నేత నీలం నాగేంద్రరావు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

దళిత స్వాతంత్ర్యాన్ని, సంక్షేమాన్ని, చట్టాలను మనువాద ప్రభుత్వాలు ఎండమావిగా మార్చాయని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. శుక్రవారం తన కార్యాలయములో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ 78 ఏళ్ళయినా దళితులకు శ్మశాన భూములు కూడా కేటాయించని అగ్రకుల ప్రభుత్వాలు అట్టహాసంగా స్వాతంత్ర సంబరాలు చేసుకుంటున్నారన్నారు. బ్రిటిష్ పాలకుల నుండి అధికారం చేతులు మారి భారతదేశ అగ్రకుల సంపన్న కులాలను మాత్రమే వచ్చిన రోజును స్వాతంత్ర దినంగా జరుపుతున్నారన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చి 75 ఏళ్ళయినా రాజ్యాంగం ద్వారా దళితులకు కేటాయించిన చట్టాలు, సంక్షేమానికి అగ్రకుల పాలకులు పంగనామాలు పెడుతున్నారన్నారు. దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ చట్టం అమలు చేయకుండా తూట్లుపోడుస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రాజ్యాంగబద్ధంగా అమలు చేయవలసిన సంక్షేమ పథకాలకు నిధులు ఇవ్వకుండా ఓట్ల కోసం ఎస్సీ, ఎస్టీ, బిసిల అభివృద్ధి అంటూ కొంగజపం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కార్పోరేషన్ల ద్వారా నిధులు కేటాయించకుండా ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు పబ్లిసిటి స్టంట్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్ ఉద్యోగాలు ఇవ్వకుండా ఇ.డబ్లూ.యస్.( ఎకనామికల్లీ వీకర్ సెక్షన్) పేరుతో మోడి మరియు చంద్రబాబు ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో విద్య, ఉద్యోగాలు అగ్రకులాలకు దారాదత్తం చేస్తున్నారన్నారు. లౌకిక దేశంలో మత మార్పిడి పేరుతో దళిత క్రైస్తవులపై బిజెపి, ఆర్.యస్.యస్. మూకలు ముకుమ్మడి దాడులు చేస్తున్నారన్నారు. రాజ్యాంగం మరియు ఇటీవల సుప్రీం కోర్టు కూడా ఇష్టమైన మతాన్ని అనుసరించే స్వేచ్ఛ భారత పౌరులకు ఉందని చెప్పిన కూడా "సనాతన ధర్మం పేరుతో బిజెపి అనుబంధ పార్టీలు దళితులు స్వాంతత్ర్యాన్ని హరిస్తున్నారన్నారు. అంబాని, అధానిలకు ప్రభుత్వ ఎయిర్ పోర్టులు, రైల్వే స్టేషన్లు దారాదత్తం చేస్తు మోడి ప్రభుత్వం ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల ఉపాధి మరియు ఉద్యోగ హక్కును స్వతంత్రంగా జీవించే హక్కుకు పంగనామాలు పెడుతుందన్నారు. ఆవు మాంసం తింటున్నారని, ఎగుమతి చేస్తున్నారని దళిత ముస్లింముల తిండి హక్కుపై కూడా అంక్షలు విధించి దళిత, ముస్లింల జీవన స్వాంతత్రాన్ని హరిస్తున్నారన్నారు. ప్రధాన మంత్రిగా ప్రపంచంలోని అత్యదిక దేశాలు పర్యటించిన మోడీ మన దేశంలోని మణిపూర్లో క్రైస్తవులపై మారణహోమం జరిగిన సంవత్సరమైన కన్నెత్తి చూడలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఉద్యోగాలు ఇవ్వవలసి వస్తుందని ప్రభుత్వ ఉద్యోగాలలో కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి అమలుచేస్తున్నారు. సాంతత్ర్యం వచ్చి 78 ఏళ్లయినా నేటికి గిరిజన గూడెలలో విద్యుత్ సౌకర్యం, రోడ్ల సౌకర్యం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయకుండా అగ్రకులాలు ప్రభుత్వ నిధులతో తమ పొలాలకు రోడ్లు, కరెంటు సౌకర్యం కల్పించుకుంటున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు విద్యను దూరంచేయలనే మనువాద కుట్రభాగంలో భాగంగా ఆయా కాలనీలలోని ప్రభుత్వ పాఠశాలలను విలీనం పేరుతో అగ్రకులాలు నివసించే ప్రాంతాలకు మారుస్తున్నారన్నారు. దళితులపై భౌతిక దాడులేకాకుండా బడ్జెట్లో వీరికి కేటాయించిన నిధులు విడుదల చేయకుండా ఆర్థిక అణచివేత కొనసాగిస్తూ దళితుల స్వాతంత్ర్యాని అగ్రకుల ప్రభుత్వాలు చాపచుడుతున్నారన్నారు. అమరావతి రాజధాని పేరిట వేల ఎకరాలు భూసమీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ జి.ఓలు ఇచ్చికూడా దళితులకు శ్మశాన భూములు కేటాయించకపోవడం 78 ఏళ్ళ స్వాతంత్ర భారతానికి చిహ్నమన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేయడం అగ్రకుల పాలకుల స్వాతంత్రానికి నిదర్శనం అన్నారు. పేదలకు భూములు పంచకుండా కేవలం పెన్షన్లు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు పంచుతూ నెల నెల పబ్లిసిటీ చేసుకుంటూ పి4 పేరుతో పేదరికం నిర్మూలిస్తానని చెప్పటం కూటమి ప్రభుత్వ స్వాతంత్రానికి నిదర్శనం అన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా కుల వివక్షను, అంటరానితనాన్ని దళితులపై దాడులను, ప్రోత్సహించడమే అగ్రకుల పాలకుల స్వాతంత్ర్యం అన్నారు. దళితుల రక్షణ చట్టాలను, దళితుల రాజ్యాంగబద్ధమైన బడ్జెట్ నిధులను, భూములను పొందటం కోసం దళితులు స్వాతంత్ర్య పోరాటం చేయవలసిన అవసరం ఉందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాని రవి, వివిధ సంఘాల నాయకులు యర్రమోతు నారాయణ, కసుకుర్తి రాజు, గర్నేపూడి యోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపూడి పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్‌బాబు మాట్లాడుతూ ఎంతోమంది పోరాట వీరుల ప్రాణ త్యాగాలు. బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. మనం మన స్వదేశీ ప్రభుత్వంలో ఎవరి మీద ఆధారపడకుండా స్వాతంత్ర్యంగా. ఆర్థికంగా ఎంతో పురోగతి సాధిస్తున్నామని ఎస్ ఐ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువుల ఆసుపత్రిలో స్వాతంత్ర్య దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపూడి పశువైద్యశాలలో పశు వైద్యాధికారి డాక్టర్ మంచి కల మణిశేఖర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ మంచికల మణిశేఖర్ మాట్లాడుతూ ఎంతోమంది పోరాట వీరుల ప్రాణ త్యాగాలు. బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. మనం మన స్వదేశీ ప్రభుత్వంలో ఎవరి మీద ఆధారపడకుండా స్వాతంత్ర్యంగా. ఆర్థికంగా ఎంతో పురోగతి సాధిస్తున్నామని డాక్టర్ మణి శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ చెరెడ్డి నరసారెడ్డి, పశు వైద్య సిబ్బంది, పశుపోషకులు, నాయకులు తతితరులు పాల్గొన్నారు.

## కాకర్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 15)

మండలంలోని కాకర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ సుబ్రమణ్యం అధ్యక్షతన జండా వందనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కొమ్ము ఏలియా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మేళం శివన్నారాయణ, ఉపసర్పంచ్ రమణయ్య, కాకర్ల గ్రామం పెద్దలు పాల్గొనడం అయినది. ఈ కార్యక్రమంలో గత విద్యా సంవత్సరంలో ఆరు నుండి పదవ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు వేమిరెడ్డి రామిరెడ్డి రూ.22,500, గురిజాల యేసుపాదం రూ.23,000, తరిమెల్ల ప్రేమనందం రూ.10,000 నగదును విద్యార్థులకు బహుమతులుగా అందించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు చెట్టూరి బ్రహ్మయ్య స్వీట్, హాట్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి.కృష్ణారెడ్డి సురసాని కృష్ణారెడ్డి, మొల్లల శివరామిరెడ్డి, ఖాదర్, వెంకటరావు, నరసింహారావు, నారాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన తహసీల్దార్ వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఆగస్టు 15)

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ వెంకటేశ్వర్లు జెండాను ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయం నందు ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ జెండాను ఆవిష్కరించారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

ఒంగోలు లోని జనసేన పార్టీ కార్యాలయం లో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ చేతులు మీదగా జాతీయ జెండా వందనం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు,రాయని రమేష్, ఒంగోలు నగర జనపార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, కాసాని వాసు, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, మాల్యాద్రి నాయుడు, టంగుటూరి శ్రీను, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు తన్నీరు ఉష, సుంకర కళ్యాణి, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 9వ అధ్యక్షులు నరసింహారావు, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 14వ డివిజన్ అధ్యక్షులు ఉంగరాల మోహన్, 47వ డివిజన్ అధ్యక్షులు నాగరాజు, 19వ డివిజన్ అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను, 37వ డివిజన్ అధ్యక్షులు నరహరి సాంబయ్య, వీర మహిళలు వై అనూష, నక్క ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## కరేడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఘనంగా 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

మండల పరిధిలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో గత సంవత్సరం పదో తరగతి ఫలితాలలో పాఠశాల మొదటి, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు(దారా తనుశ్రీ, కొట్టే జ్యోతిక ,గొల్ల పోతు జ్యోత్స్న) ప్రస్తుతం అమెరికాలో ఉంటూ కరేడు గ్రామానికి చెందిన కుంకాల మురళీ గోపాల్ రెడ్డి రెడ్డి వారి తల్లిదండ్రులు కుంకాల శంకరమ్మ ,శంకర రెడ్డి వారి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఒక్కొక్కరికి 15000 చొప్పున , ద్వితీయస్థానం సాధించిన విద్యార్థి 10000 ,అత్యధిక హాజరు శాతం కలిగిన విద్యార్థిని వాయిల నందిని 5000 రూపాయలు క్యాష్ ప్రైస్ ఇచ్చారు .అలాగే పోలు బోయిన శ్రీనివాసులు పాఠశాల ఎక్స్ అఫీషియో సభ్యులు గారు సదరు విద్యార్థులకు ఒక్కొక్కరికి 4000 చొప్పున , ద్వితీయస్థానం సాధించిన విద్యార్థికి 2000 క్యాష్ ప్రైస్ ను అందజేశారు అలాగే ప్రతి సంవత్సరం మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కె బాలేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి పొంగళ్ల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

మండలంలోని కృష్ణాపురం గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు గురువారం రాత్రి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ల కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారికి గ్రామస్తులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చక్రవర్తుల విజయకుమార్, పార్టీ నాయకులు మందాడి సుశీలమ్మ, హనుమంతరావు, సవిడిబోయిన హరిబాబు, నక్క మస్తాన్, కొల్లి శేషయ్య కోడిపల్లి పోతురాజు, ప్రసాద్ మందాడి వినోద్, వెంకటేష్ మహేష్, పవన్ కుమార్ మందాడి దశయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పందలపాడు గ్రామ సచివాలయంలో రెపరెపలాడిన మువెన్నెల జెండా




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 15)

మండలంలోని పందలపాడు గ్రామ సచివాలయం నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ సచివాలయం సెక్రెటరీ చదలవాడ స్వప్న ఆధ్వర్యంలో జరిగాయి. భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకురావడం కోసం ప్రాణత్యాగం చేసి పోరాడిన త్యాగమూర్తులను గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ సర్పంచ్ కూనం పద్మ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , గ్రామ పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ వర్ల నరేష్ , గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మీనారాయణ రెడ్డి , సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చిత్తారి ఆదిలక్ష్మి , మహిళా పోలీస్ గుండాల గిరిజ కుమారి , డిజిటల్ అసిస్టెంట్ యస్ కె మహ్మద్ ఆరిఫ్ , ఫీల్డ్ అసిస్టెంట్ గౌడపేరు అరుణకుమారి , అంగన్వాడి వర్కర్ రేపూరి శశికళ , ఆశావర్కర్ వర్ల గోవిందమ్మ , గ్రామ పార్టీ నాయకులు కూనం సుబ్బారెడ్డి , కంజుల రంగారెడ్డి , కంజుల కృష్ణారెడ్డి , గ్రామ పెద్దలు కూనం సింగారెడ్డి , గౌడపేరు సంగీతరావు , మాలె కృష్ణారెడ్డి , కందుకూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఈరోజు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే ఆనాడు వారు చేసిన త్యాగాల ఫలితమే అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో, వ్యాపార రంగాల్లో ఉన్నవారు సమాజం కోసం తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తుందని తెలిపారు. స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించబోతుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల ఉచిత బస్సు కోసం ప్రభుత్వం 1900 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న విషయాన్ని దామచర్ల గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, నాయకులు యక్కల తులసిరావు, మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, టీవీ శ్రీరామమూర్తి, మహిళా నాయకురాలు ఆర్ల వెంకటరత్నం, రావుల పద్మజ, నిడమానూరి పావని, ఉప్పలపాటి నాగేంద్రం, మేరీ రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 15)**

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పోలీస్ స్టేషన్, సచివాలయం, పాఠశాలలో ,తహసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఎగరవేశారు. పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వెలగపూడి శ్రీనివాసరావు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అలాగే గత సంవత్సరం 10వ తరగతి లో మొదటి ద్వితీయ మార్కులు ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు 15000 రూపాయలు నగదు బహుమానం ప్రధానం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎంతోమంది పోరాట వీరుల ప్రాణ త్యాగాల బలిదానంతోనే స్వాతంత్రం వచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండల ప్రసాద్, గుమ్మల వెంకట్రావు, మండవ మురళీమోహన్, జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, మండవ రామయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బి వెంకట్రావు, ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు, గంధం నరసయ్య, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**

సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యశ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ పాల్గొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితం మనం ఈరోజు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చేసుకుంటున్నామన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాష, మండవ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఒంగోలు పుస్తక మహోత్సవం









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**

ఒంగోలులో పుస్తక ప్రియులకు పండుగ వాతావరణం తీసుకొస్తూ మూడవ ఒంగోలు పుస్తక మహోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక పీవీఆర్ పాఠశాల మైదానంలో ఆగస్టు 15 నుంచి 24వ తేదీ వరకు మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 వరకు ఈ పుస్తక ప్రదర్శన జరగనుంది. ఈ పుస్తక మహోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభోత్సవం అనంతరం, ప్రముఖులు 34 పుస్తక విక్రయశాలలను సందర్శించారు. ఈ పుస్తక ప్రదర్శనలో 550కి పైగా ప్రచురణకర్తల నుంచి 50 వేలకు పైగా పుస్తకాల శీర్షికలు అందుబాటులో ఉన్నాయి. నవలలు, కథలు, జనరల్ నాలెజ్, బాలసాహిత్యం, పజుల్స్, ఆధ్యాత్మికం ఇలా అన్ని వయసుల వారికీ, అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

**పుస్తక పఠనంపై ప్రముఖుల ప్రసంగాలు**

పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవం తర్వాత జరిగిన సభలో ప్రముఖులు పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ మాగుంట శ్రీనివాసరెడ్డి (పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు), శ్రీ దామచర్ల జనార్ధనరావు (శాసనసభ్యులు, ఒంగోలు), శ్రీ కె. రామకృష్ణ (ఎక్స్.ఎమ్.ఎల్.ఎ, సి.పి.ఐ. రాష్ట్ర కార్యదర్శి), ఎమ్మెల్సీ పోతుల సునీత, శ్రీ ఐ.వి. సుబ్బారావు (ఎ.పి.యు.డబ్ల్యు.జె. రాష్ట్ర అధ్యక్షులు), శ్రీ ఎ. కృష్ణమోహన్ (డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ), శ్రీ కోడూరి వెంకటేశ్వరరావు (ఒంగోలు నగర మున్సిపల్ కమిషనర్), మరియు శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) (గౌరవాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి) పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగే పుస్తక విడుదల కార్యక్రమాలు తనకు ఎప్పుడూ థ్రిల్లింగ్‌గా అనిపిస్తాయని, అలాంటి గొప్ప కార్యక్రమాలు ఒంగోలులో జరగడం వల్ల నగరంలో మేధోపరమైన చర్చలకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. పుస్తక పఠనం అలవాటును ప్రోత్సహించాలని ఆయన ఉద్ఘాటించారు. కమిషనర్ శ్రీ కోడూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నగరంలోని మున్సిపల్ పాఠశాలల విద్యార్థులందరినీ ఈ పుస్తక మహోత్సవానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రంథాలయాల సంస్థ డైరెక్టర్ శ్రీ ఎ. కృష్ణమోహన్ పుస్తక పఠనంపై ఒక ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మయ్య నిర్వహించారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి మనోహర్ నాయుడు వందన సమర్పణ చేసారు.

**మాదాల రంగారావు సాహిత్య వేదికపై ప్రత్యేక కార్యక్రమం**

సాయంత్రం ఆరు గంటలకు జరిగిన కార్యక్రమంలో, మాదాల రంగారావు సాహిత్య వేదికపై వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తమను ప్రభావితం చేసిన పుస్తకాల గురించి మాట్లాడారు. ఈ చర్చా కార్యక్రమం పుస్తక ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పుస్తక మహోత్సవం ఒంగోలు ప్రజలకు జ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తుందని, పఠనాసక్తిని మరింత పెంచుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశ అభివృద్ధికి "మేకిన్ ఇండియా" నినాదమే మార్గం

### డాక్టర్ చాపల వంశీకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**

కొత్తపట్నం బిఎస్ఎమ్ జడ్పీ హైస్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ రోజు 200 సంవత్సరాల బ్రిటిష్ వలసవాదం నుండి విముక్తి పొంది, ఎంతోమంది ప్రజలు, నాయకులు పోరాడి ప్రాణ త్యాగం చేయడం వలన మనకి స్వాతంత్ర్యం లభించింది అని తెలియజేశారు. అన్ని రంగాలలో అసాధారణ పురోగతితో భారతదేశం స్వావలంబన దేశంగా మారే మార్గంలో ఉంది మరియు గొప్ప విశ్వాసంతో ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా దేశ అభివృద్ధిలో మనం కూడా భాగస్వాములు అవ్వాలని బాగా చదువుకొని మన గ్రామానికి, మన ప్రాంతానికి, మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని, దానికి అనుగుణంగా ఎవరి బాధ్యత వారు నెరవేర్చాలని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు డా. చాపల శాంత కుమారి మాట్లాడుతూ, "దేశ అభివృద్ధికి 'మేక్ ఇన్ ఇండియా' నినాదాన్ని మనమందరం ఆచరణలో పెట్టాలి. మన వస్తువులు మనమే తయారు చేసుకుని, మనమే వినియోగిస్తే దేశ ఆర్థిక స్థితి మరింత బలపడుతుంది, దేశం మరింత పురోగతి సాధిస్తుందని తెలియజేశారు. డాక్టర్ చాపల వంశీ కృష్ణ గారు తమ గ్రామం కొత్తపట్నంలో విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు "ఉత్తమ ప్రతిభ అవార్డు" మరియు హాజరు శాతం ఎక్కువగా ఉన్న విద్యార్థులకు "ఉత్తమ విద్యార్థి అవార్డు" లను బహూకరించి ప్రోత్సహించారు. అలాగే విద్యార్థులు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను వాడటం వలన జరిగే అనార్థాలను విద్యార్థులకు తెలియజేసి, వారిని సెల్ ఫోన్ న్ కు దూరంగా ఉంటామని, బాగా చదువుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ , కొత్తపట్నం బిఎస్ఎన్ఎల్ జడ్పీ హైస్కూల్ చైర్మన్ వంశీకృష్ణ , పాఠశాల పూర్వ విద్యార్థి పిన్ని బంగారయ్య , గ్రామస్తులు, దాతలు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 15)**

సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్నాయి. 23వ తేదీన సాయంత్రం మూడు గంటలకు నెల్లూరు బస్టాండ్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద నుండి ప్రదర్శనగా బయలుదేరి అద్దంకి బస్టాండ్ కొత్త మార్కెట్ మైదానంలో బహిరంగ సభ జరుగునున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలలో రాజకీయ, సామాజిక అంశాలపై, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, దేశ సమైక్యత, సమగ్రత కోసం, విభజన హామీల అమలు కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం, పారిశ్రామిక అభివృద్ధి, విద్యార్థి, యువజన, శ్రామిక, మహిళ, దళిత, మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొనెందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మొగిలి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి ఆర్టీసీలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకులు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 15)**

కనిగిరి ఆర్టీసీ డిపోలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణంలో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు.దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. మహానీయుల త్యాగాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.సంస్థ యొక్క ప్రస్తుత పరిస్థితి వివరిస్తూ సంస్థ ఉద్యోగులకు ఓ.ఆర్ .పెంచుటకు తగిన సూచనలు ఇచ్చినారు.మరియు సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితి వివరించి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది అలాగే ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను నిర్వహిస్తూ మహిళా సాధికారతకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్త్రీ శక్తి పథకమును ప్రారంభిస్తుండగా విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యముగా కండక్టర్లు డ్రైవర్లు ప్రయాణికులు పట్ల మర్యాదగా ప్రవర్తించి మంచి మన్నలను పొందవలెనని అన్నారు.ఉత్తమ సేవలను అందించిన ప్రజా రవాణా శాఖ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ లు ప్రసాద్, రాణి, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ప్రశంసా పత్రం అందుకున్న మరియు బాబు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 15)**

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా బోయదగుంపుల ఫీల్డ్ అసిస్టెంట్ కొర్రపోలు మరియు బాబు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మార్పు మననుంచే మొదలు కావాలి...!

**గాంధీజీ మనకిచ్చిన పవర్ ఫుల్ వెపన్ అహింస**
**స్వాతంత్రోద్యమంలో ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగమే నేటి స్వాతంత్ర్యం**
**గత 5ఏళ్ల చీకటి పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి**
**డబుల్ ఇంజన్ సర్కారుతో విజయవంతంగా తొలిఅడుగు**
**ఏడాదిలో రాష్ట్రం అన్నీ రంగాల్లో ముందడుగు**
**79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**







**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)**

గిద్దలూరు పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారుల దేశభక్తి గేయాలు, నృత్యాలు అందరిని అలరించాయి.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఏ మార్పు రావాలని నువ్వు కోరుకుంటున్నావో ఆ మార్పు నీ నుండే మొదలవ్వాలని గాంధీజీ చెప్పారు, ఆ మహనీయుని స్ఫూర్తితో మార్పు మన నుండే మొదలు కావాలన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశమంతా కలిసి చేసుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ అని, జెండా పండుగ తనకు ఒక ఎమోషన్ అని, జాతీయ జెండా దగ్గరకు వెళుతుంటే ఒళ్ళు పులకరిస్తుందన్నారు. ప్రపంచంలో ఒకే ఒక్క పవర్ ఫుల్ వెపన్ ఉంది. ఆ వెపన్ పేరే అహింస. ఆ వెపన్ మనకు ఇచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అహింస, సత్యం, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలతో స్వాత్రంత్ర్యం సాధించారు. స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో తెలుగు నేలకు ప్రత్యేక చరిత్ర ఉందని, బ్రిటిష్ వాడి తుపాకీకి గుండె చూపిన యోధుడు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడు అల్లూరి సీతా రామరాజు. జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించారు. "మాకొద్దీ తెల్లదొరతనం" అని నినదించారు గరిమెళ్ల సత్యనారాయణ. అమరజీవి పొట్టి శ్రీరాములు లాంటి ఎంతో మంది దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులు మన తెలుగు నేలపైనే పుట్టారు. మన సమరయోధుల ఘనకీర్తి దేశానికి తెలిసేలా చేద్దాం. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పనిచేద్దామన్నారు. స్వతంత్ర పోరాటంలో ఎంతోమంది దేశభక్తులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. వారందరి సేవలను మనం గుర్తు చేసుకోవాలి. కులం, మతం, ప్రాంతం కంటే దేశం గొప్పది. అందరిలోనూ దేశ భక్తి ఉండాలి. దేశం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఒక్కటి అవ్వాలి. ఈ సందర్భంగా పెహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి మాట్లాడుకోవాలి. పాకిస్థాన్ ఉగ్రవాదులు పెహల్గామ్ లో దాడులు చేసి 26 మంది అమాయకుల్ని చంపేసారు. గత ప్రభుత్వాల మాదిరి మనం కన్నీరు పెట్టుకొని ఇతర దేశాల సహాయం కోసం వెళ్ళలేదు. మన దేశ పవర్ ఫుల్ మిస్సైల్ మన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు పాకిస్తాన్ కి సరైన శిక్ష వేసారు. ఆపరేషన్ సిందూర్ తో మన పవర్ ఏంటో ప్రపంచానికి తెలియజేసారు. ఆపరేషన్ సిందూర్ జరిగేప్పుడు కొంతమంది సైనికులను కూడా మనం కోల్పోయాం. అందులో మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ ను కూడా కోల్పోయాం. మురళి నాయక్ లాంటి సైనికులు బోర్డర్ లో పోరాడుతున్నారు కాబట్టే మనం ఇక్కడ స్వేచ్ఛగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటునన్నామని, పెహల్గామ్ ఉగ్రదాడిలో అమరులైన సైనికులకు నివాళులు అర్పించారు..

**5ఏళ్ల అరాచక పాలనలో 30ఏళ్లు వెనక్కి**

2019 నుండి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లో చీకటి రోజులు చూసాం. గత ప్రభుత్వం ఐదేళ్ల లో 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళు వెనక్కి నెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అడ్రెస్స్ లేకుండా పోయింది. 2024 లో ప్రజలు చరిత్ర సృష్టించారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 164 సీట్ల లో ఎన్డీయే ను గెలిపించి రికార్డులు బద్దలు కొట్టారు. ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో రాష్ట్రం చీకటి నుండి వెలుగు వైపు తొలి అడుగు వేసింది. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు వేసారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు పరిష్కరించారు, అమరావతి నిర్మాణానికి కేంద్రం నిధులు ఇచ్చింది. పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుంది. విశాఖ ఉక్కును గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారి సహకారంతో కాపాడుకోగలిగాం. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. రాయలసీమ ఇండస్ట్రియల్ కారిడార్ కి సహకారం అందించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మన నినాదం. అందుకు అనుగుణంగానే రాష్ట్రం నలుమూలల వివిధ రకాల పరిశ్రమలు రప్పిస్తున్నాం. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం, అందులో భాగంగా ఆర్సెలర్ మిట్టల్, ఎఎన్ఎస్ఆర్, సత్వ వంటి బడా కంపెనీలను రాష్ట్రానికి రప్పించామన్నారు

**సూపర్ సిక్స్... సూపర్ హిట్**

పేదలను పేదరికం నుండి బయటకు తీసుకురావడమే నిజమైన స్వాతంత్ర్యం అని, అందులో భాగంగా ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయి. పెన్షన్ 4 వేలు చేసాం, దివ్యాంగులకు 6 వేలు, పూర్తిగా బెడ్ కే పరిమితం అయితే 15 వేలు. నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఒక్కరిని బడికి పంపి, ఇంకొకరిని పనికి పంపాలి అనేది గత ప్రభుత్వ విధానం. కానీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చారు. 67 లక్షల 27 వేల మంది పిల్లలకు 10,091 కోట్లు అందించారు. అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకి 7 వేల సాయం మొదటి విడత కింద అందించాం. దీపం పథకం కింద 2 కోట్ల సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందించాం. ఈ రోజు నుండి స్త్రీ శక్తి కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. గత ప్రభుత్వ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చెయ్యలేదు. కూటమి ప్రజా ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నిర్వహించి టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసింది. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 9.35 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నాం. ఆర్సెల్లార్ మిట్టల్, ఎన్టిపిసి, బిపిసిఎల్, టిసిఎస్, కాగ్నిజెంట్, సత్వా, ఏఎన్ఎస్ఆర్, ఎల్జీ ఎలెక్ట్రానిక్స్, రెన్యూ ఇలా అనేక పెద్ద సంస్థలు ఏపీకి వచ్చాయన్నారు.

## కమ్మవారి సేవా సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు నిర్మల్ నగర్ లోని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వతంత్ర భారతమని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 1కె క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, నాగుబోయిన భాస్కరరావు, మండవ సుబ్బారావు, గోగినేని శ్రీనివాసరావు, వి.వి సుజాతరావు, నంబూరి శ్రీరాములు, గోగినేని కిషోర్, మండవ చిన రంగారావు, తొట్టెంపూడి కృపారావు, మన్నం అంజయ్య, మాదాల రవి, తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన ముువ్వన్నెల జాతీయజెండా

**1,300 మీటర్ల మూడు రంగుల జాతీయ జెండాతో జడ్పీ విద్యార్థులు పురవీధులలో ర్యాలీ**



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 15)**

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలలో 79 వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వక్తలు మాట్లాడుతూ పూర్వం మన దేశానికి బ్రిటిష్ వారు వ్యాపార నిమిత్తం వచ్చి సుమారు 200 సంవత్సరాలు పరిపాలించారు. వారి పాలనలో మనభారతీయులు అనేక కష్టనష్టాలకు గురయ్యారన్నారు. వారి పాలనలో భారతీయులు బానిస జీవితాన్ని గడపవలసి వచ్చిందన్నారు. దీన్ని భరించలేని మన దేశ నాయకులైన మహాత్మా గాంధీ, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, గోపాలకృష్ణ గోకులే మరెందరో నాయకుల త్యాగ ఫలితమే మనం ఈనాడు ఈ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామన్నారు. కానీ నేటి బాలలే రేపటి పౌరులు కనుక దేశ ఔన్నత్యాన్ని కాపాడుకునేందుకు ఆనాటి నాయకుల అడుగుజాడల్లో నడిచి దేశాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని హితవు పలికారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, వ్యవసాయ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో, విద్యుత్ సబ్ స్టేషన్లో, అన్ని బ్యాంకులలో, ప్రభుత్వహాస్పిటల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిరంగ జెండా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆయాపాఠశాలలప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు, గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు అనధికారులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)**

మండల పరిధిలోని మన్నేటికోట గ్రామ క్షేత్ర సహాయకుడు( ఉపాధి హామీ) ఫీల్డ్ అసిస్టెంట్ గద్దలగుంట శ్రీనివాసులు గురువారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. వారు గ్రామ అభివృద్ధి కొరకు గత 18 సంవత్సరాలుగా ఎంతో తమ సేవలు అందించారుపవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మండల అధికారులు నివాళులర్పించారు. మట్టి ఖర్చులకి 15 వేల రూపాయలు అందజేశారు. ఇతర రావలసిన వాటిని పై అధికారులతో మాట్లాడి ఇప్పిస్తామని ఆ కుటుంబానికి భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సురేష్ ,ఏపీ డి బాబు రావు, ఏపీవో అబ్దుల్లా, సిబ్బంది, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 15)**

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పుల్లల చెరువు దేశభక్తి ఉత్సాహంతో మిన్నంటింది. పట్టణం త్రివర్ణ పతాకపు గర్వంతో ఎగిరింది. ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో జాతీయ పతాకం రెపరెపలాడింది. పాఠశాలల ప్రాంగణాల్లో పిల్లల నినాదాలు, దేశభక్తి గీతాలు గగనాన్ని చీల్చగా, వీరమరణం పొందిన అమరవీరుల త్యాగ గాథలు హృదయాలను హత్తుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలతో, దేశభక్తి నృత్యాలతో వేడుకలు ఉప్పొంగాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం మనకు లభించింది కేవలం ఒక చరిత్ర పాఠం కాదని, అది అమరవీరుల రక్తంతో వ్రాయబడిన పవిత్ర గ్రంథమని గుర్తుంచుకోవాలి.దేశాభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరం కృషి చేస్తేనే నిజమైన స్వాతంత్ర్యం సార్థకం అవుతుంది అన్నారు. విద్యార్థినీ,విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోని, విద్యాలో ముందుకు సాగాలన్నారు. గత సంవత్సరం పదోతరగతిలో పాఠశాల మొదటి,రెండో స్థానంలో ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమానాలు గజ్జుల్లి భాస్కర్ అందించారు.మటుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు గ్రంధిశిల సుబ్బారావు, మిత్రులు పాఠశాలకు 8సీలింగ్ ఫ్యాన్లు, గ్లాసులు, భోజనశాలకు రేకుల షెడ్ లను విరాళంగా ఇచ్చారు. వారిని పాఠశాల ఉపాధ్యాయులు, చైర్మన్ గ్రామ ప్రజలు,రాజకీయ నాయకులు సన్మానించారు. పుల్లలచెరువు మండల పరిషత్ కార్యాలయం 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఎంపీపీ కందుల వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముువ్వెన్నల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగమే స్వాతంత్రమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్విస్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ నిడమనూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చెంచు ప్రసాద్ కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి దేవి ఉపాధ్యాయులకి, విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రత్యేక నృత్యాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది ఎన్సీసీ క్యాడెట్లకు ప్రశంస పత్రాలు అందించి, ప్రత్యేక బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 15)**

స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎస్ ఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దేశభక్తి గీతాలతో, స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవం మనందరికీ గర్వకారణం. దేశం కోసం త్యాగం చేసిన మహానుభావులను గుర్తు చేశారు. మనం ప్రతి రోజూ కర్తవ్యం లో నిబద్ధతతో, విధుల్లో సమగ్రతతో పనిచేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలి,అని అన్నారు.స్వాతంత్ర్య సాధనలో మన జవాన్లు, పోలీస్ సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తుచేసి, ప్రతి ఒక్కరినీ దేశభక్తి ప్రేరణతో ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్యం కేవలం జెండా ఎగరడం మాత్రమే కాదు, మన కర్తవ్యాలపైన కఠినమైన దృష్టి పెట్టడం, ప్రజల సేవలో నిలవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ జెండా ఆవిష్కరణ





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 15)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు, సిబ్బంది, ప్రాంతీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కళాశాల %చీజజ% విద్యార్థులు పరేడ్‌తో గౌరవ వందనం సమర్పించారు. అనంతరం గౌరవ వేదికపై జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. విద్యార్థుల్లో దేశభక్తి జ్వాలను రగిలించేలా గాలిలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని, వారి ఆశయాలను సాధించే దిశగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. తన బంధువు మరియు కృషి శీలి అయిన కంచర్ల రామయ్య గారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందించడంలో విశేష పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన లక్ష్యాన్ని కొనసాగిస్తూ సంస్థను విజయవంతంగా నడుపుతున్న డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ ని అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఇంజినీరింగ్ విద్యార్థుల అభివృద్ధి కోసం పలు సంస్కరణలు, ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ భవిష్యత్తును మరింతగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు విద్యార్థుల్లో దేశభక్తిని నింపుతాయని, ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని మరింత గౌరవవంతం చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల కోసం కళాశాలలో ఆధునిక లాబ్‌లు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సృజనాత్మక వాతావరణం అందుబాటులో ఉంచుతున్నామని, భవిష్యత్తులో కూడా ఈ సౌకర్యాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సాంఘిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు ఆ త్యాగస్ఫూర్తిని గుర్తుచేసే సందర్భాలు కావాలని అన్నారు. ఈ వేడుకకు విచ్చేసి విద్యార్థులను ప్రేరేపించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యేతో కలిసి ఫోటోలు దిగడానికి ఆసక్తి చూపారు. కళాశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతానికి చెందిన ప్రముఖ టిడిపి నాయకులు, కళాశాల బోధకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి జ్యోతిని మళ్లీ రగిలించాయి.

## ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, దోర్నాల, ఆగస్టు 15)

మండలంలోని పెద్ద బొమ్మలాపురం పడమటి పల్లె ఎస్సీ కాలనీలో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూల్ హెచ్ఎం విద్యా కమిటీ చైర్మన్ సింగా బక్క వీరయ్య, గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. స్కూల్ పిల్లలకి పాస్టర్ సింగా రాజేష్ , పలకలు నోటుబుక్కులు కాపీ రైటింగ్ పుస్తకాలు పంపిణీ చేయుటకు గ్రామ పెద్దలకు పంపడం జరిగింది. గ్రామపెద్దలందరూ పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వైసీపీ జిల్లా కార్యదర్శి సింగా ప్రసాద్ మాట్లాడుతూ చదువు ఒక్కటే మన భవిష్యత్తును మారుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని తల్లిదండ్రులకు,గ్రామ పెద్దలకు ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అట్లాగే తల్లిదండ్రులు పిల్లలు డ్రాప్ అవుట్ కాకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని చదువులో ఎస్సీ పాలెం చాలా వెనుకబడింది అని టీచర్స్ తల్లిదండ్రులు అందరూ బాధ్యత తీసుకొని ఎస్సి పాలెం ను ముందుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నని సింగా ప్రసాద్ విద్యార్థుల అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ , పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం ఒంగోలు బస్టాండ్ నుండి సంతనూతలపాడు గ్రామం వరకు పల్లె వెలుగు బస్సులో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మహిళలతో మాట్లాడుతూ వారితో కలిసి ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, మండల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి - ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

### సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మహిళలు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)

గిద్దలూరు పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు అమలు చేసిన "స్త్రీ శక్తి – ఉచిత బస్సు" ప్రయాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. ఉచిత బస్సు ప్రారంభోత్సవానికి ముందు సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో మహిళలందరికీ ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. పల్లె వెలుగులు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో రాష్ట్ర వ్యాప్తంగా తిరగవచ్చని నెలకు మహిళలకు 1000 నుంచి 2000 వరకు ఆదా అవుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే మహిళలకు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలోకి 15000 నగదు జమ చేయడం జరిగిందని దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం, మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మేలు చేసిన ప్రభుత్వాన్ని మర్చిపోరాదని ఈరోజు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్ పథకం అని అన్నారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రారంభించిన అనంతరం మహిళతో పాటు బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, ఆర్టీసీ ఇన్చార్జ్ డిఎం షేక్ మౌనిక, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్సు (స్త్రీ శక్తి) పథకాన్ని మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్ అన్సారీయా, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రకాశం జిల్లా కూటమి ప్రజా ప్రతినిధులతో కలిసి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. బస్ నడిపి ఉచిత బస్సును పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మహిళలతో బస్సులో ప్రయాణించి మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు ఎమ్మెల్యే. స్వాతంత్ర దినోత్సం సందర్భంగా సూపర్ 6 పథకాలలో ఒకటైన ఉచిత బస్సు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయడం మహిళలకు ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నామన్న అన్ని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో అమలవుతున్నాయన్న దామచర్ల . ఎన్నికల ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్ సిలిండర్,నేడు మహిళలకు ఉచిత బస్సు పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్న ఎమ్మెల్యే. ఉచిత బస్సు అనేది మహిళలకు రవాణా సౌకర్యం మాత్రమే కాదు వారికి ఆర్థిక భారం తగ్గించి స్వయం ఆధార జీవనానికి బాటలు వేసే కార్యక్రమమన్న ఎమ్మెల్యే. స్త్రీ శక్తి పథకం ద్వారా విద్యార్థినులు,ఉద్యోగినులు, కూలీ మహిళలు ఎలాంటి ఖర్చు లేకుండా సురక్షితంగా బస్సులలో ప్రయాణించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు తెలిపారు.





## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 15)

కందుకూరు పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపం నందు గురువారం రాత్రి నంబూరి వెంకట్రావు కుమారుడు రవీంద్ర, శిల్ప ల వివాహ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉమ్మనేని సుబ్బారావు, చిత్తూరి మల్లికార్జున మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## భీమవరం జడ్పీ హైస్కూల్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

మండల పరిధిలోని భీమవరం జడ్పీ హై స్కూల్ నందు ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో మొదట ఎస్ఎంసి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి బండి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు చలపతి, రవి, వెంకట రామరాజు, గౌరవ అతిథులుగా దాతలు, పూర్వ విద్యార్థులు అమర్నాథ్, మధులు పాల్గొన్నారు. మీరు ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్, రాజు గురు ,సుఖదేవ్ సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో ప్రాణత్యాగాల ఫలితమే ఈ భారత స్వాతంత్రం అని, ఈ స్వతంత్ర భారతాన్ని అవినీతి రహితంగా అభివృద్ధి పదంలో తీసుకు పోవాలంటే విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు అలాగే పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ,ప్రజలు కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. సభానంతరం దాతలు గత సంవత్సరం అన్ని తరగతులలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఆటలు, ఎస్సే రైటింగ్, డిబేటింగ్, డ్రాయింగ్ లలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు, గ్రామ ప్రజలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు స్వీటు ,హాట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాం, శ్రీధర్ అంకయ్య, మస్తాన్ వలి, చిట్టిబాబు హేమలత మేడం, సుబ్బారావు, సిబ్బంది బుజ్జయ్య పాల్గొనగా మేడికొండ భాస్కర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 15)

కొండపిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా ఎమ్మార్వో ఆఫీస్‌లో ఎమ్మార్వో ఎస్ శ్రీనివాసరావు, స్త్రీ సంక్షేమ శాఖలో సిడిపిఓ సుశీల దేవి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపిడిఓ రామకృష్ణ, ఇంజనీరింగ్ ఉపకార్యాలయంలో ఏఈ రవికుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఏఈ రవికుమార్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగ నేటి స్వాతంత్రం జరుపుకుంటున్న వేడుకలని ఆనాటి అమరవీరులని స్మరించుకుంటూ ఈ వేడుకలు జరుపుకుంటున్నామని చిన్నారికి తెలియజేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జాతీయ జండాను ఆవిష్కరించి, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మునిసిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్లు, మునిసిపల్ కమీషనర్ ఇ.వి. రమణబాబు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలిలో జెండావందనంతో మిన్నంటిన దేశభక్తి జ్వాలలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పొదిలి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఘనంగా ఎగరేశారు. దేశభక్తి నినాదాలతో మార్మోగిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు, చిన్నారులు, విద్యార్థులు, సోదరులు, సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




"స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలు మనకు స్ఫూర్తి. దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి" అని పాల్గొన్న వారు భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, జిల్లా మైనార్టీ కో-కన్వీనర్ ఎస్.డి. ఖాదర్బాషా, ఏఎంసీ మార్కెట్ కమిటీ సభ్యుడు పువ్వాడ నారాయణ, మండలాధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, వాసు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దేశం మెచ్చే పౌరులుగా ఎదగాలి సిఎస్ఆర్ శర్మ కళాశాల సెక్రెటరీ

### కరస్పాండెంట్ కరవది రాఘవరావు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
నేటి బాలలే రేపటి పౌరులని దేశం గర్వించే పౌరులుగా వారిని తీర్చి దిద్దేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని సి ఎస్ ఆర్ శర్మ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కరవది రాఘవ రావు పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సి ఎస్ ఆర్ శర్మ కళాశాలలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేయడంతోపాటు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యాంటీ ర్యాగింగ్ పై నిర్వహించిన వ్యాసరచన పోటీతోపాటు పలు ఇతర పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు జ్ఞాపికలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శర్మ కళాశాల విద్యార్థులు చదువులలో రాణించడంతో పాటు పలు పోటీలలో పాల్గొని బహుమతులను సాధించి శర్మ కళాశాల పేరు ప్రతిష్ఠలను మరింత పెంచారంటూ అభినందించారు. శర్మ కళాశాల కోశాధికారి ఓరుగంటి నరసింహ శాస్త్రి,పాలకవర్గ సభ్యులు రామకృష్ణ, రమణయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. . సి ఎస్ ఆర్ శర్మ విద్యాలయ ప్రిన్సిపాల్ దిగ్విజయ్ , శర్మ కళాశాల అధ్యాపకులు గాయత్రి, మనోజ్ఞ కుమార్, ఎం వి ఎస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. సి ఎస్ ఆర్ శర్మ విద్యాలయ విద్యార్థులు దేశ భక్తుల, స్వాతంత్ర్య సమరయోధుల వేషాలతో ఆకట్టుకున్నారు.

# రాజ్యాంగం పై ప్రతి ఒక్కరు కనీస అవగాహన కలిగి ఉండాలి

**స్వేచ్ఛ సమానత్వం, సాధికారత రాజ్యాంగం మనకు ప్రసాదించినవే**
**పౌరుల ప్రాథమిక హక్కులు కూడా కాలరాస్తున్న పాలకులు**
**స్వాతంత్రం అంటే పూర్తి అర్థం తెలియని వాళ్లు కూడా నేడు దేశంలో ఉన్నారు**
**భారత రాజ్యాంగం కనీస అవగాహన సదస్సులో పలువురు వక్తలు**
**వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతి ప్రధానం**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆచార్య రంగ భవన్లో శుక్రవారం ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఓపిడిఆర్, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ సమాచార హక్కుల కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నేటికీ చాలామందికి భారత రాజ్యాంగంపై కనీస అవగాహన లేదన్నారు. వీరిలో గణతంత్రం అన్న, స్వాతంత్రం అన్న చాలామందికి తెలియదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజల అందరికీ సమాన హక్కులు దక్కేలా, స్వేచ్ఛ, స్వాతంత్రం దక్కేలా రాజ్యాంగంలో పొందుపరిచారు అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన పాలకులు తమ ఇష్టానుసారం సవరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో 65 లక్షల ఓట్లను తొలగిస్తుంటే సుప్రీంకోర్టు కలుగజేసుకోక తప్పలేదు అన్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనరే ఓట్ల తొలగింపు ప్రత్యేక హోదా శ్రీకారం చుడితే, దేశంలో ప్రజాస్వామ్యం ఏ స్థాయిలో ప్రజ్వరిల్లుతుందో అర్థమవుతుందన్నారు. దేశంలో ప్రజలకు సమానత్వం ఉందా అని ప్రశ్నించారు. దేశ సంపదపై హక్కు ఉంటే, ప్రభుత్వాలు అతి కొద్ది మందికే దేశ సంపదలు ఎందుకు దోచిపెడుతున్నారో చెప్పాలన్నారు. అది కొద్ది మంది కార్పొరేట్ శక్తులు లక్షల కోట్లకు పడగలు ఎత్తుతుంటే, దేశంలోనే అత్యధిక జనాభా ఆర్థిక పరిస్థితి గణనీయంగా పడిపోతుందన్నారు. భారత రాజ్యాంగంలో ఫిరాయింపుల చట్టాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాయలేదన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన పార్టీలు తమకు అనుకూలంగా రాజ్యాంగంలో మార్పులు చేస్తున్నాయన్నారు. నేరాలు చేసేవారికి సభలలో చోటు తగ్గటం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలలో పోటీ చేసుకోండి కనీసం చేసిన నేరాలను చెప్పాలని ప్రజల నుండి ఒత్తిడి వస్తే, దానిని చట్టసభలలో నేతలు ఏకపక్షంగా అడ్డుకున్నారన్నారు. చిట్ట చివరకు కోర్టు ఆదేశాల మేరకు నేడు రాతపూర్వకంగా తమ నేరాల చరిత్రను ఎన్నికల సంఘం ముందు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగం మనకు అనేక హక్కులను, బాధ్యతలను ఇచ్చిందన్నారు. రాజ్యాంగ పై కనీస ఆగవాహన లేని కారణంగానే ప్రజలు తమ హక్కులను విస్మరిస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న పార్టీల నుండి మంచి పరిపాలన రావాలంటే రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండి, అవసరం అయితే కోర్టు తలుపులు తట్టేలా ప్రజలు చైతన్యం కావాలని పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గర్వించదగ్గ భారత రాజ్యాంగాన్ని అందించాలన్నారు. భారత రాజ్యాంగం పై కనీస అవగాహన కలిగి ఉంటే మన హక్కులతో పాటు కర్తవ్యాలు కూడా తెలుసుకోవచ్చు అన్నారు. పాలకులు భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. దేశంలోని 21 మంది కార్పొరేట్ శక్తుల చేతుల్లో 48 శాతం దేశ సంపద కుప్పపడి ఉందన్నారు. విద్యుత్తును, నౌకాశ్రమాలను, రైల్వే, బొగ్గు, వంటి కీలక జాతీయ సంపదను గుత్త గంపగా దోచిపెడుతున్నారన్నారు. గ్లోబలైజేషన్ దేశంలోకి వచ్చిన నాటినుండి ప్రజలు వారి వారి కుటుంబ పరిస్థితులే తప్ప, సమాజం గురించి ఆలోచించడం మానివేశారు అన్నారు. రైతులలో కనీసం నాలుగు శాతం మందికి కూడా ఎం ఎస్ పి పై అవగాహన లేదన్నారు. భారత రాజ్యాంగం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన చుండూరి రంగారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, ప్రగతిశీల ప్రజాస్వామ్య మేధావుల వేదిక నాయకులు, సీనియర్ అడ్వకేట్ పంగులూరి గోవిందయ్య, ఆచార్య రంగ కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి కే వీరారెడ్డి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్,తణుకు డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ సంకు మనోరమ, మంచినేని మాధవి, ప్రజా కళా మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగాల కోటి, కే ఎన్ పి ఎస్ నాయకులు జార్జ్, రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బహుజన ఉద్యోగుల సమాచార రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎ సలార్, మారేపల్లి సూర్య కుమారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సైదా, ప్రొఫెసర్ సుధాకర్ తదితరులు ప్రసంగించారు.

**వక్తత్వ పోటీ విజేతలకు బహుమతి ప్రధానం**

జులై 20వ తేదీ నుండి జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు వతృత్వ నిర్వహించిన పోటీలలో విజేతలకు అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. అద్దంకి జి జి హెచ్ స్కూల్ కి చెందిన సాయి శ్రీ మొదటి బహుమతిని, మార్కాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ఫరహన కు రెండవ బహుమతి, ఈతముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన ఎం నందిని కి మూడవ బహుమతి అందజేశారు. వీరితో పాటుగా కన్సోలేషన్ బహుమతులు %జూ% పి పూర్ణ శ్రీ, ఎం సింధు, జి సుమిత్ర, సిహెచ్ సౌమ్యశ్రీ, జి పవన్, ఆర్ లాస్య, టి ఉమామహేశ్వరి, సిహెచ్ వర్షిని, డి హర్షవర్ధన్, ఎం వర్షిత్, పి అపరంజి, ఎం సుదీక్ష, ఎం మ్యాగీ అలాస్,, జి దీపిక, కె గ్రీష్మ బహుమతులను అందుకున్నారు. ఈ వత్రుత్వ పోటీలకు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, గడ్డం మురహరిరావు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలాన్ని కాపాడుకోవాలి

**అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్**
**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించిన**
**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**
**వినుకొండలో వెయ్యి అడుగుల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన**

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 15)
ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలంగా వచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నాటి మహోద్యమ స్ఫూర్తిని గుర్తుచేసే ఆగస్టు -15 వేడుకలు ఏడాది మొత్తం ప్రగతి ప్రయాణం ప్రేరణకు మూలంగా పేర్కొన్నారు. ఆ విలువల్ని కాపాడుకుంటూ అభివృద్ధి,



సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, కూట మి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. వినుకొండలో 79వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని తన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు వంటి ఎంతోమంది మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని కొనియాడారు. వారి పోరాటం స్వేచ్ఛ ఇచ్చిందని, ఆ స్వేచ్ఛను కాపాడుతూ అభివృద్ధి పథంలో నడవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సీఎం చంద్రబాబు రాష్ట్రా న్ని ఆర్థిక, విద్య, ఆరోగ్య, సాంకేతిక రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపేలా ముందుకెళు ‌న్నారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా పింఛన్లు, విద్యార్థులకు తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి పేదల ఉన్నతికి బాటలు వేశారన్నారు. గత వైసీపీ దుర్మార్గపు పాలనలో అరాచకాలు తప్ప రాజ్యాంగ విలువల్లేవని, రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారని మండిపడ్డారు. ఆ దుస్థితి మార్చుతూ స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని, ఒక్కో కుటుంబం తలసరి ఆదాయం రూ.55 లక్షలు ఉండాలనే గొప్ప సంకల్పంతో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలనకు బాటలు వేస్తున్నామని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ గెలుపు ప్రజాస్వామ్యం సాధించిన విజయంగా అభివర్ణించారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ప్రజాస్వామ్యం కొనసాగుతుందని, రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడతామని పేర్కొన్నారు.



**వెయ్యి అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన**

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వినుకొండలో నిర్వహించిన హర్‌ఘర్ తిరంగ ర్యాలీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయం నుంచి శివయ్య స్తూపం సెంటర్ వరకు 1000అడుగుల భారీ జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆ ప్రదర్శనను చీఫ్ విప్ జీవీ జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ జెండా చేత పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని దేశభక్తిని చాటారు. దేశ నాయకుల త్యాగాలు, భారత సంస్కృతిని తెలియజేసేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

# ఘనంగా పోతినేని జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
పేదల మనిషి, అందరూ అభిమానించే వ్యక్తి మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్ ), జన్మదిన వేడుకలు మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామంలో నివాసం వద్ద కుటుంబ సభ్యులు, తన అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. తన అభిమానులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసారు, మద్దిపాడు మండలంలోని పలువురు రాజకీయ నాయకులు పి.యస్.ఆర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు, పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తనని అభిమానించే అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు చేసుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.













## కొండపి సర్కిల్లోని పోలీస్ స్టేషన్‌కు ఎస్పీ చేతుల మీదుగా మూడు ప్రశంస పత్రాలు



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 15)
79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు జరిగిన వేడుకలలో పోలీస్ శాఖలో విధి నిర్వహణలో పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ కొండపి సర్కిల్ ఆఫీసులోని కానిస్టేబుల్ శ్రీకాంత్ కు జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ గౌతమ్‌కుమార్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)
పొదిలి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బోయలపల్లి గౌతమ్ కుమార్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ గౌతమ్‌కుమార్‌ను మండల ప్రజలు అభినందించారు.



# ఎందరో త్యాగధనుల త్యాగంతో స్వాతంత్ర్యం

### జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం స్వతంత్ర్యం సాధించుకొని 78 సంవత్సరాలు పూర్తి చేసుకొని నేడు 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కలెక్టరేట్ సిబ్బందికి, ఇతర శాఖల సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానన్నారు. ఎందరో త్యాగధనులు, అమర వీరుల త్యాగం వలన మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అయిందని, ఈ 78 సంవత్సరాల కాలంలో మనమెంతో అభివృద్ధిని సాధించడం జరిగిందన్నారు.





ఆనాడు ఆ మహానుభావులు మనకు ప్రసాదించిన స్వేచ్ఛా వాయువులను నిజం చేస్తూ మనమంతా ముందుకు పోతున్నామన్నారు. మరొక సారి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా మనమంతా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పౌర సరఫరా అధికారి పద్మశ్రీ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక అలంకరణ





(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 15)
మండలంలోని పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసిన ప్రధాన అర్చకులు శ్రీనివాస వర్మ వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారి సామూహిక వ్రతానికి 500 మంది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్న భక్తులకు అమ్మవారి క్యాలెండర్ గాజులు పసుపు కుంకుమ అందజేసిన ఆలయ ఈవో బైరాగి చౌదరి

## మండల విశ్రాంతి ఉద్యోగ సంఘ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 15)
మండల విశ్రాంతి ఉద్యోగ సంఘ కార్యాలయం నందు సభ్యులు హాజరయ్యారు. సభ్య లందరికీ 79స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సభ వందేమాతరం తో ప్రారంభమై ఈ నెల 15వ తేదీన ఎనిమిది గంటల 30 నిమిషాలకు జాతీయ జెండా ఆవిష్కరణ అధ్యక్ష లుచే ఆవిష్కరించారు. భరతమాతకు పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్ర దినోత్సవం గురించి ఉపన్యాసం చేయడం జరిగింది. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసినది సభ్యులందరూ అల్పాహార విందు చేసి తేనీటినీ స్వీకరించి సమావేశం విజయవంతం చేసారు.

## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)
పొదిలిలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, ఎన్జీవో పొదిలి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో పొదిలి ఎన్జీఓ భవనం నందు కూడా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర, ఎస్ యూ ఓ కృష్ణయ్య, ఎన్ జి జీవో ప్రెసిడెంట్ లేళ్ల శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విజయ్, పారామెడికల్ సిబ్బంది ఏఎన్ఎంలు, ఎంహెచ్‌పిలు, ఆశాలు, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు గంటల వ్యవధిలోనే కిడ్నిప్ కేసును ఛేధించిన ప్రకాశం జిల్లా పోలీసులు





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఆగస్టు 15)

బాలిక ఆచూకీ కొనుగొనుటకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్వీయ పర్యవేక్షణలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసారు. వాహనాలు తనిఖీ తమ బాలికను సురక్షితంగా అప్పగించినందుకు జిల్లా ఎస్పీకి, పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు తెలిపారు. వివరాలలోకి వెళితే ప్రకాశం జిల్లా చీమకుర్తిలో 8వ తరగతి చదువుతున్న బాలిక అపహరణ ఘటనలో పోలీసులు త్వరితగతిన స్పందించి, అపహరణకు గురైన 13 సంవత్సరాల బాలికను సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం మువ్వవారిపాలెం గ్రామానికి చెందిన 13సంవత్సరాలు బాలిక చీమకుర్తిలోని విద్యానికేతన్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిగిన వేడుకలకు హాజరైన ఆ బాలిక, మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో పాఠశాల వెలుపల వచ్చే క్రమంలో గతంలో బాలిక తండ్రికి తిరుపతిలో నివాసం ఉన్నపుడు పరిచయం ఉన్న వ్యక్తి, బాలిక తండ్రి వద్ద రావలసిన బాకీ రాబట్టుటకు కిడ్నప్ చేయాలని ఉద్దేశ్యంతో బాలికతో ఇంటికి వెళదామని వట్టి చేతులతో ఇంటికి వెళ్లకూడదని స్వీట్స్ తీసుకుని వెళదామని చెప్పి తన బైకు మీద తీసుకొని తిరుపతి వైపుకు పారిపోయేందుకు ప్రయత్నించి దొరికాడన్నారు. దారిమధ్యలో తండ్రితో ఫోన్లో మాట్లాడి డబ్బులు ఇస్తే పాపను వదిలేస్తాను, లేదంటే చంపేస్తానని అని బెదిరించినాడు. చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు సమాచారం ఇచ్చిన మేరకు చీమకుర్తి పోలీసులు ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేయగా జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐ.పి.ఎస్ గారు వెంటనే రంగంలోకి దిగారు. జిల్లా ఎస్పీ గారు ఈ కిడ్నాప్‌ను తీవ్రంగా పరిగణించి, తక్షణమే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లా అంతటా మరియు సరిహద్దుల్లోని అన్ని చెక్ పోస్టులను, పొరుగున ఉన్న నెల్లూరు జిల్లా పోలీసులను అప్రమత్తం చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల సహాయంతో బైక్ నెంబర్ ను వారి యొక్క కదలికలను గుర్తించటం జరిగింది. ఆ పాపను ప్రత్యేక బృందాలు కావలి సమీపంలో తిరుపతి ప్రాంతానికి చెందిన ఆర్ ఈశ్వర్‌రెడ్డి అనే నిందితుడు చెర నుండి బాలికను కూడా సురక్షితంగా రక్షించారు. ఫిర్యాదిదారుడు గతంలో తిరుపతిలో ఉన్నాడని, ముద్దాయి ఫిర్యాది ఇంటి దగ్గరలో పరిచయంగా ఉండి వారి మధ్య డబ్బులకు సంబంధించిన లావాదేవీలు జరిగినట్లు పేర్కొన్నారు. ఫిర్యాది దగ్గర డబ్బులు తీసుకోవటానికి పథకం ప్రకారం బాలికను కిడ్నిప్ చేసి డబ్బులు ఇస్తేనే మీ పాపను వదిలిపెడతాను, ఇవ్వకపోతే చంపేస్తాను అని బెదిరించాడు. ప్రస్తుతానికి నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో ప్రతి తల్లిదండ్రులు, విద్యా సంస్థలు పిల్లల భద్రత పట్ల మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు పిల్లలు జాగ్రత్తగా ఉండేలా చూడాలి. అలాగే, గుర్తు తెలియని వ్యక్తులు మాట్లాడినప్పుడు లేదా వాహనాల్లో ఎక్కమన్నప్పుడు వారికి దూరంగా ఉండాలని పిల్లలకు నేర్పించాలి. భద్రతా విషయంలో ఎలాంటి చిన్న అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేసేలా వారిని ప్రోత్సహించాలి. అన్ని విద్యాసంస్థలు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తమ బిడ్డ అపహరణకు గురైన వెంటనే ఆందోళనతో, భయంతో ఉన్న సమయంలో, జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్, ఐ.పి.ఎస్. గారు స్వయంగా ఫోన్ చేసి, భయపడకండి, మీ పాపను క్షేమంగా మీ వద్దకు తీసుకొస్తామని భరోసా ఇచ్చారని తల్లిదండ్రులు తెలిపారు. ఆ మాటలు విన్న తరువాత మేము కొంతమేర ధైర్యంగా ఉండగలిగామని, రాష్ట్రంలోనే ఈ జిల్లా ఎస్పీ గారు చూపిన ప్రత్యేక చొరవ, చేసిన ప్రయత్నాలు వెలకట్టలేనివని, మా బిడ్డను సురక్షితంగా రక్షించిన పోలీసు శాఖకు హృదయపూర్వక అభినందనలు, అలాగే వేగంగా స్పందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తల్లిదండ్రులు పేర్కొన్నారు. బాలికను గుర్తించుటలో అత్యంతప్రతిభ కనపరిచిన ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, చీమకుర్తి ఎస్సై కృష్ణయ్య, ప్రకాశం, నెల్లూరు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కృష్ణాష్టమి శుభాకాంక్షలు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)



శ్రీ కృష్ణుడు స్నేహానికి, వాగ్దానానికి, ధర్మానికి ప్రతీక, మానవ మనుగడకి అర్థం చెప్పే భగవత్గీత మనకు ప్రభోదించిన మహనీయుడు, మన జీవితంలో ప్రతి అడ్డంకిని తొలగించి మనలో వున్న కల్మషం తొలగించి నీతి మార్గం లో నడిపే నిజమైన గురువు శ్రీ కృష్ణ భగవానుడు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భువి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు అని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు.

## దూపాడు జామియా మసీదు మరమ్మత్తులకు తన వంతుగా రూ.2 లక్షల ఆర్థిక సాయం

గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఆగస్టు 15)

మండలంలోని దూపాడు గ్రామంలో జామియా మసీదులో నిన్నరాత్రి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి మసీదును తగలబెట్టిన విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముస్లిం మత పెద్దలతో కలిసి మసీదును పరిశీలించి అనంతరం జామియా మసీదు మరమ్మత్తుల కొరకు తనవంతుగా రూ.2 లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ గౌరవ ప్రభుత్వ సలహాదారులు షేక్ షరీఫ్‌తో ఫోన్లో విషయం తెలియజేసి ప్రభుత్వం నుండి సహాయం అందేలా కోరారు. అదే విధంగా పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి నిందితులను త్వరగా గుర్తించి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మాబు సాహెబ్, ముస్లిం మత పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ షేక్ మహబూబ్ వలికి రాష్ట్రీయ గౌరవ పురస్కారం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

ఢిల్లీలో రాష్ట్రీయ గౌరవ పురస్కారం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ షేక్ మహబూబ్ వలి అందుకున్నారు. ఈ పురస్కారం భారతదేశమంతటా వందమందికి వైఎస్ఎస్ ద్వారా అందిస్తారు. ఈ అవార్డుకు ఎంపికైన డాక్టర్ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ నుండి ఎంపికైనటువంటి ఏకైక వ్యక్తి ఈ అవార్డు తీసుకున్న తర్వాత వైఎస్సార్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు భారతదేశం నలుమూలల నుంచి విద్య, ఆరోగ్యం యువ నాయకులకు, సామాజిక సేవ రంగంలో విశిష్టత సేవలు అందించిన వారికి అవార్డు అందిస్తారు.

## మహిళా సాధికారితకు వెన్నుదన్ను స్త్రీ శక్తి ఉచిత బస్ ప్రయాణం

ఉచిత బస్ ప్రారంభోత్సవంలో జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 15)

మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన మహిళాలందరికీ ఉచిత బస్ ప్రయాణం.స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం బస్ లో ప్రయాణిస్తున్న మహిళలకు ఉచిత బస్ ప్రమాణానికి సంబంధించిన టికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రం ఆర్థిక లోటులో ఉండి. ఇబ్బందుల్లో ఉన్నా.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని పేర్కొన్నారు. ఉచిత బస్ ప్రయాణం ద్వారా ప్రభుత్వానికి రూ. 1297 కోట్లు భారం పడుతున్నప్పటికీ మహిళలకు ఆర్థిక ఊతం అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ పథకాన్ని అమలు చేశారని ఆయన పేర్కొన్నారు.

### 90 శాతం హామీలను నెరవేర్చాం

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దాదాపు 90 శాతం మేరకు నెరవేర్చమని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. కీలక పథకాలైనా తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి వంటి పథకాలు ఇప్పటీకే కార్యరూపం దాల్చి.. ప్రజలను ఎంతగానో ఆదుకుంటున్నాయని ఆయన వివరించారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ మూకలు బురద జల్లుతున్నాయని ఆరోపించారు.

### ఆర్థిక సంక్షేమానికి ఊతం సూపర్ సిక్స్

ఆర్థిక సంక్షేమానికి ఊతం సూపర్ సిక్స్ పథకాలని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు. సూపర్ సిక్స్ లోని ప్రతి ఒక్క పథకం ఆర్థిక సంక్షేమానికి మార్గం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పెద్దపేట వేస్తూ.. ఉచిత బస్సు ప్రయాణం పథకం వారి ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన వెల్లడించారు. జగన్ రెడ్డి హయంలో అమలైన పథకాలు సంక్షోభాలకు దారి తీసాయని, తద్వారా రాష్ట్రం తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆయన విమర్శించారు. ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలై, ప్రజలకు వెన్నుదండగా నిలుస్తున్నాయన్నాయన్నారు. ప్రజలకు ఎటువంటి సంక్షేమం అందిస్తే.వారి యొక్క ఆర్థిక అభివృద్ధి మెరుగుపడుతోందో అటువంటి సంక్షేమ పథకాలనే అందించుటకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సుపరిపాలన, సంక్షేమం, ప్రాంతాల అభివృద్ధి వంటి వాటిపైనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఏం వీరాస్వామి, పలువురు అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 15)

మార్కాపురంలో స్త్రీ శక్తి పథకం ఉచిత బస్సు పథకాన్ని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి శ్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సులను మార్కాపురం డిపో ,పొదిలి డిపోలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణం వలన ఎంతో సంతోషంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గౌరవ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం అప్పుల కుప్ప గా మార్చినా కూడా ఇచ్చిన మాట కట్టుబడి ఈరోజు శ్రీ శక్తి పథకం ను ప్రారంభిస్తున్నామని దీనివల్ల ప్రభుత్వానికి అదనంగా 1946 కోట్ల రూపాయలు సంవత్సరానికి భారంగా మారుతుందని అయినా సరే మహిళలకు ఇచ్చిన మాట కట్టుబడి పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. గత రెండు నెలల్లో మూడు సూపర్ సిక్స్ పథకాల ను అమలు చేశామని ఇదంతా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షితతోనే జరిగిందని ఈరోజు ముఖ్యమంత్రిని ప్రజలు దేవుడు లాగా పూజిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆర్టీసీ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, ప్రయాణికులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 15)
హనుమంతునిపాడు మండల తహశీల్దార్ కార్యాలయం నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమంతునిపాడు మండల తహశీల్దార్ షేక్ నాగూర్ మీరావలి గారు కార్యాలయ ఆవరణలో జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరు నిబద్ధతో తమ విధులను నిర్వహించినట్లయితే వారికి తద్వారా దేశానికి మంచి పేరు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఎస్ఐ నరసింహారావు




(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 15)
కంభం ఎస్ఐ నరసింహారావు ఉత్తమ పురస్కారాన్ని జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా అందుకున్నారు. శుక్రవారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన అధికారులకు జిల్లా ఎస్పీ దామోదర్ ఉత్తమ పురస్కారాలు అందజేశారు. ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఎస్ఐ నరసింహారావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## "బాపట్ల జిల్లా గీతం' ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 15)
బాపట్ల జిల్లా చరిత్ర, వైభవాన్ని తెలియజేసే "బాపట్ల జిల్లా గీతాన్ని" రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి ఆవిష్కరించారు. 79వ స్వాతంత్ర స్వాతంత్ర్య దినోత్సవం బాపట్ల మహిళ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా సిడిని ఆవిష్కరించారు. జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న కలెక్టర్ రచయితలకు పోటీలు నిర్వహించారు. అందులో నందిరాజు విజయ్ కుమార్ రచించిన ఉత్తమమైన గీతాన్ని ఎంపిక చేశారు. జె నాగపూర్ణ, రమాదేవి స్వరకల్పనతో సంజయ్ కుమార్, రమాదేవి, కుమారి కీర్తి, స్వాతిలు గానం చేసిన గీతాన్ని వేదికపై ప్రదర్శించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల, వి ఆర్ క్రియేషన్స్ ఈ పాటను రూపొందించడంలో విశేషంగా కృషి చేశారని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. కరతాల ధ్వనుల మధ్య మంత్రి చేతుల మీదుగా సిడిని అతిధులకు పంపిణీ చేశారు. జిల్లా చరిత్ర, ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తీసుకురావడం, అలాగే జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని మంత్రి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం ఎం కొండయ్య, ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జల హేమలత, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతలో మైలురాయిగా ఉచిత బస్సు ప్రయాణం

### వినుకొండలో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 15)
రాష్ట్రంలో మహిళా సాధికారత స్వప్న సాధనలో ఉచిత బస్సు ప్రయాణం మైలురాయిగా నిలిచిపోతుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతి కుటుంబంలో ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు ఆదా చేయనున్న స్త్రీశక్తి పథకం రాష్ట్ర చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం.. స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈపూరు మండలం కొచ్చెర్ల వద్ద ఈ పథకాన్ని ప్రారంభించిన అనంతరం డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలసి వినుకొండ వరకు బస్సులో ప్రయాణించారు. బస్సులో మహిళలతో ఆయన మాట్లాడారు. ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ కింద మహిళలకు టికెట్లు ఇచ్చారు. అనంతరం వినుకొండ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడిన జీవీ ఆగస్టు 15న ఇలాంటి పథకంతో మహిళకు కొత్త స్వాతంత్ర్యం అందించిన సీఎం చంద్రబాబుకి ప్రతిఒక్కరు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. స్త్రీ శక్తి అమలు ద్వారా ప్రభుత్వంపై ప్రతినెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల అదనపు భారం పడుతుందని, ఐనా ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా ఆలోచించి పెద్ద అడుగు వేసిందన్నారు. జగన్ రూ.10లక్షల కోట్లు అప్పులు వారసత్వంగా ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఇలా 90% హామీలు అమలు చేయడం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందన్నారు. ఇవేగాక మహిళల పేరిట ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షలమంది మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబును ప్రతిపక్ష ఎమ్మెల్యేలైనా అభినందించాలని, కానీ కోడిగుడ్డు మీద ఈకలు పీకాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. విమర్శలు చేస్తున్న వైసీపీ నాయకులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని, గత ప్రభుత్వంలో 4 సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారని, ఎందుకు పెంచారో సమాధానం చెప్పాలన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీ ఛార్జీలు పెంచకుండానే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో కొంతమంది పార్ట్‌టైమ్ రాజకీయనాయకులు ఉన్నారని, అధికారం ఇస్తే అరాచకాలు, అవినీతి, దోపిడీ చేశారని, ఓడిపోతే బెంగళూరు, హైదరాబాద్, ప్యాలెస్‌ల్లో ఉంటూ కాలక్షేపం చేస్తున్నారని, ఎప్పుడైనా ఒక్కసారి బయటకొచ్చి శవరాజకీయాలు, కాలక్షేపం రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఉద్దేశించి చురకలు వేశారు. జగన్ ముందు పులివెందులలో వైసీపీకి డిపాజిట్ కూడా రాకుండా ఎందుకు ఓడిపోయారనేది ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 15)
కందుకూరు పట్టణంలోని ఓవిరోడ్‌లో ఉన్న శ్రీ వివేక డిగ్రీ కాలేజ్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 34 బెటాలియన్, క్యాడేట్స్ ఆధ్వర్యంలో జాతీయ పతాన్ని ఎగురవేశారు. బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, స్వాతంత్ర సమరయోధుల సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, మహేష్, శ్రీనివాసులు, వేణుగోపాల్‌రెడ్డి, సుబ్బారావు, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఉచిత బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఉచిత బస్సుల ప్రారంభం సందర్భంగాఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)
మహిళలు ఉచిత బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పొదిలి ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆయన లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం అప్పుల కుప్ప గా మార్చినా కూడా ఇచ్చిన మాట కట్టుబడి ఈ రోజు స్త్రీ శక్తి పథకంను ప్రారంభిస్తున్నామన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి అదనంగా ఏడాదికి రూ.1946 కోట్ల రూపాయలు భారంగా మారుతుందని అయినా సరే మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. గత రెండు నెలల్లో మూడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామన్నారు. ఇదంతా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షితతోనే జరిగిందన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రిని ప్రజలు దేవుడు లాగా పూజిస్తున్నారన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం వలన ఎంతో సంతోషంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శంకర్‌రావు, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాదాలవారిపాలెం పిఎసిఎస్ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, చినారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, పొదిలి శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ఉద్యోగ సంఘం నాయకులు మల్లా షరీఫా, మండల యువ నాయకుడు దోర్నాల అంజిరెడ్డి, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నిసాబేగం, సీనియర్ నాయకులు కల్లూరి సోమయ్య, తానికొండ వెంకట్రావు, ముని శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జండా ఆవిష్కరించిన మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 15)

ఎంతోమంది మహనీయులు మహాత్ముల ప్రాణ త్యాగమే ఫలితమే స్వతంత్రం వచ్చిందని అని యాగంటి మల్లికార్జున రావు అన్నారు. స్వతంత్ర కోసం పోరాడి వారిలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, కన్నెగంటి హనుమంతు రావు ఇలా ఎందరో మహనీయుల సాయుధ పోరాటం చేసి బ్రిటిష్ వారికి వణుకు పుట్టించి వారిని తరిమి కొట్టి భారత భూమికి స్వతంత్రం ఇచ్చారని కావున వారి ఆశయాలను మనం కొనసాగించాలని ప్రతి ఒక్కరికి సూచించారు. గత ఐదేళ్ల నియంతృత్వ పాలన తర్వాత ఇప్పుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అనుభవిస్తున్నారు అని వెల్లడించారు. రాష్ట్రంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యానికి పులివెందుల ఎన్నికలే నిదర్శనం దేశ సమగ్రత, భద్రత, ప్రగతి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేద్దాము. ఎంతో మంది మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం. సూపర్ సిక్స్ అమలు చేసి మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది మన కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు.

స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించాం. 2019 నుండి 2024 వైసీపీ నాయకులు బ్రిటిష్ దొరలు పాలించినట్టు ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వం నాశనం చేశారని యాగంటి వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ఎన్డీయే కూటమి విజయం, డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి వేగవంతం అవుతతుంది అని వెల్లడించారు. ఐదేళ్లలో ఏపీ విధ్వంసానికి గురైంది. గత ప్రభుత్వ పాలనతో ఏపీ 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. అప్పులు బకాయిలతో అధిక విధ్వంసం సృష్టించారు అని కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేకపోయారు. పోలవరం నిలిచిపోయింది. అమరావతి ఆగిపోయింది. వైసీపీ ప్రభుత్వంలో అని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాగానే ఏపీ అభివృద్ధిలో దూసుకెళ్తోంది. కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు వెల్లడించారు. తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు తల్లికి వందనం తెచ్చాము. ఒక్కో విద్యార్థికి 15000 చొప్పున తల్లికి వందనం ఇచ్చింది మన కూటమి ప్రభుత్వం వెల్లడించారు. రైతు సంక్షేమానికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. మా ప్రభుత్వం నమ్మకం అన్నదాత సుఖీభవతో రైతులకు చేయూత అందించడం జరుగుతుందని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు సుపరిపాలన అందిస్తుంది కూటమి ప్రభుత్వాన్ని కొనియాడారు.

2019 నుంచి 2024 వరకు బ్రిటీష్ పాలనకు మించి అరాచకాలు చేశారు అని వెల్లడించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నాయని మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మద్దిగడపు వెంకట్రామిరెడ్డి, బండ్ల బ్రహ్మం, పులుసు రఘునాద్ రెడ్డి, బండ్ల శ్రీను, చందు గౌడ్, సచివాలయ అడ్మిన్ శ్రీ లక్ష్మీ, ఆకుల నరసింరావు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి








(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 15)

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం సాయంత్రం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ గ్యారేజ్ లో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని లాంచ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తమ ప్రభుత్వం ఉత్తమ ప్రభుత్వం అని, ప్రజా సంక్షేమ ప్రభుత్వమన్నారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్ ఈ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ఇచ్చిన వాగ్దానం తూచ తప్పకుండా నిలబెట్టుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో డిఎం. ఆర్ శ్రీనివాసరావు, తెదేపా నాయకులు, మహిళమణులు అసంఖ్యాకంగా పాల్గొన్నారు.

# ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ప్రశంసా పత్రం అందుకున్న నరాల శివకుమార్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 15)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష ఏపీసీ డి.వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ప్రశంసా పత్రంను గుడ్లూరు మండలం డేటా ఎంట్రీ ఆపరేటర్ నరాల శివకుమార్ అందుకున్నారు.

# వాసవి స్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 15)

మార్కాపురం పట్టణంలో, వాసవి విద్యాకేత నందు, స్వాంత్రత్స దినోత్సవ వేడుకలు సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో పెద్దలు, మారారపురం జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాదె, ప్రధం నోపాధ్యయులు కె.రంగయ్య, రంజిత, ఉపధ్యాయ బృందం, చిన్నారులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగ ఎమ్మడి కాశీనాడే చేతుల మీదూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఈ కార్యక్రమంను ఉద్దేశించి కాశినాదే మాట్లాడుకు స్వాతంత్ర్యం రావాడానికి ఎంతోమంది వీరులు (ప్రాణణం త్యాగం చేసారు అని చెచ్చారు. కె రంగరియ్య కూడా దేశం, చిన్నాలను ఉద్దేశించి, ఎంత మంది వీరులు, వీరనారిమణులు ధీరచిరపోరాటం చేసి ప్రాణాలను అర్పించారు. వారిని స్మరించుకోవాల్సిని రాజు అని అన్నారు. అలగా చిన్నారులు సాంస్కృతిక రంగంలో పాల్గోని వీడల ఏకపాత్రాభినయ పాత్రలో అలగించారు. దైవ భక్తి గేయాలకు చిన్నారుల ఆటపాటలతో అలరించాడు. దాదాపు 200 మంది విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




# శ్రీ సంస్కృతి స్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 15)

కందుకూరు పట్టణం గుర్రంవారి పాలెం లోని శ్రీ సంస్కృతి పాఠశాల లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సురేంద్ర కుమార్ ముందుగా మువన్నెల జెండాను ఎగుర వేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల గురించి తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవంలో బాగంగా విద్యార్థులు భగత్ సింగ్, గాంధీ, నేతాజీ, పటేల్ మొదలగు యోధుల వేషధారణలో అందరిని ఆకర్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ కొంకా చంద్రశేఖర్ గారు మాట్లాతూ ఈ నాటి సమాజంలో యువత కని పెంచిన తల్లిదండ్రుల నుండి స్వేచ్ఛ లేదనీ ఈ తరం పిల్లలు రచ్చ చేస్తున్నారు కానీ మీ అందరికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గురించి తెలియాలంటే 1947 ఆగస్టు 15 కంటే వెనక్కు వెళ్ళాలి. వందల యేళ్ళ పరాయి వాడి పాలనలో నలిగి పోయి భారతా వని కన్నీరు పెట్టింది అన్నారు. మాతృభూమి కోసం తన ధన, మాన, ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమర యోధులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా జనగణమన గీతంతో కార్యక్రమం ముగించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సురేంద్ర కుమార్ వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి అకడమిక్ కో ఆర్డినేటర్ శకుంతల, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేర నియంత్రణలో ప్రతిభ చూపిన సిఐ, ఎస్ఐలకు ఉత్తమ అవార్డులు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)

ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా నేర నియంత్రణలో ఉత్తమ ప్రతిభ చూపిన పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలకు ఉత్తమ అవార్డులు అందజేశారు. ఉత్తమ అవార్డులు అందుకున్న పొదిలి సిఐ, ఎస్ఐలను పట్టణ ప్రజలు అభినందించారు.

# కలనూతల జెడ్పీ విద్యార్థికి నగదు బహుమానం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 15)



79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కలనూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఎగ్జామ్‌లో 538 మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.6,000లు బహుమతిగా కలనూతల సర్పంచ్ కొర్ర భూలక్ష్మి కీరనాయక్ విద్యార్థులకు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్ర నాయక్, ప్రేమ్ చైర్మన్ రెడ్డి, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com